http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 21 మార్చి 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad



## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828




# కేడర్‌లో ఉత్సాహం



- కేంద్ర పెద్దలతో తెలంగాణ బీజేపీ నేతల సమావేశం.. టార్గెట్ ఏంటంటే..
- కష్టపడితే తెలంగాణలో అధికారం సాధించవచ్చు
- స్థానిక ఎన్నికల్లో విజయం కోసం పాటించాల్సిన వ్యూహాలపై చర్చలు
- వరుస విజయాలు సాధిస్తుండడంతో బీజేపీ కేడర్ పూర్తి జోష్‌లో ఉంది
- ఇదే స్ఫూర్తితో పని చేస్తే తెలంగాణలో అధికారం కూడా సొంతమవుతుందనే భావనతో కేడర్ ఉత్సాహంగా..

అగ్నిధారన్యూస్ హైదరాబాద్

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో ఊహించని విజయాలు అందుకున్న బీజేపీ రాష్ట్ర నేతలు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలుసుకున్నారు. ముందుగా నడ్డాతో అరగంట పాటు తెలంగాణ బీజేపీ నేతలు సమావేశమయ్యారు. తెలంగాణలో మంచి ఫలితాలు సాధించిన నేతలను నడ్డా అభినందించారు. ఇలాగే కష్టపడితే తెలంగాణలో అధికారం సాధించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పార్లమెంట్ భవనంలో అమిత్‌షాను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ఎంపీలు, నాయకులు కలిశారు ఇటీవల తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ తరఫున విజయం సాధించిన మల్క కొమురయ్య, అంజిరెడ్డిని అమిత్ షా అభినందించారు. స్థానిక ఎన్నికల్లో విజయం కోసం పాటించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపారు. అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన సర్వే గురించి కూడా అమిత్ షా మాట్లాడారు. మనం బీసీ రిజర్వేషన్ వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మాత్రం అడ్డుకోవాలని టీ-బీజేపీ నేతలకు అమిత్ షా సూచించారు. కష్టపడి పని చేసి రాబోయే ఎన్నికల్లో అధికారం సాధించాలని సూచించారు. వరుస విజయాలు సాధిస్తుండడంతో బీజేపీ కేడర్ పూర్తి జోష్‌లో ఉంది. ఇదే స్ఫూర్తితో పని చేస్తే తెలంగాణలో అధికారం కూడా సొంతమవుతుందనే భావనతో కేడర్ ఉత్సాహంగా పని చేస్తోంది. ఈ ఉత్సాహానికి తాజాగా ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు మరింత జోష్‌ను ఇచ్చాయి. కరీంనగర్‌లో వచ్చిన - మిగతా3లో

# అదంతా దుష్ప్రచారం



- నా మీద ప్రజలకు కోపమా?
- కొలువుల పండగ కార్యక్రమంలో సీఎం రేవంత్
- గత పాలకులు పదేళ్లుగా ఈ నియామకాలు చేపట్టలేదు
- కానీ తమ ప్రభుత్వం కారుణ్య నియామకాల్ని చేపట్టింది
- నామీద వ్యతిరేకత వచ్చిందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు.
- ముఖ్యమంత్రి పదవి కంటే జెడ్పీటీసీగా గెలిచినప్పుడే ఆనందం కలిగింది: రేవంత్ రెడ్డి
- మొదటిసారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న ముఖ్యమంత్రి
- తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిదన్న రేవంత్ రెడ్డి
- నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందని వ్యాఖ్య

అగ్నిధారన్యూస్ హైదరాబాద్

నా మీద వ్యతిరేకత వచ్చిందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అభివృద్ధి చేసినందుకే నాపై ప్రజలు కోపంగా ఉన్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో కొలువుల పండగ కార్యక్రమం నిర్వహించింది. పంచాయితీరాజ్, గ్రామీణభివృద్ధి శాఖలో కార్యుణ నియామకాల్ని చేపట్టింది. ఎంపికైన 922 మందికి కారుణ్య నియామక పత్రాలు అందించింది. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. గత పాలకులు పదేళ్లుగా ఈ నియామకాలు చేపట్టలేదు. కానీ తమ ప్రభుత్వం కారుణ్య నియామకాల్ని చేపట్టింది. నామీద వ్యతిరేకత వచ్చిందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలు నాపై కోపంగా ఎందుకు ఉంటారు? మహిళలకు ఉచిత బస్సు కల్పించినందుకా? నాపై కోపం..? ఉద్యోగాలు ఇచ్చినందుకా - మిగతా3లో



# మావోలకు గట్టి ఎదురుదెబ్బ

- ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి
- మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య నిరంతర కాల్పులు
- ఆయుధాలు, మందుగుండు సామగ్రితో పాటు పద్దెనిమిది మంది నక్సలైట్ల మృతదేహాల స్వాధీనం

## ప్రపంచ పర్యాటకులను


# ఆకర్షించేలా..

- తెలంగాణ గురించి ప్రపంచానికి చాటి చెప్పేలా మిస్ వరల్డ్ పోటీలు
- మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి అందాల భామలు వస్తారు
- తెలంగాణ గురించి ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఇది మంచి అవకాశం
- ఈ పోటీల్లో పాల్గొనే వారితో పాటు వేలాది మంది దేశ విదేశాలకు చెందిన వారు తెలంగాణకు వస్తారు
- మహిళల అంతః సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయడం మిస్ వరల్డ్ పోటీల ఉద్దేశం
- మంత్రి జూపల్లి కృష్ణారావు



అగ్నిధారన్యూస్ హైదరాబాద్

హైదరాబాద్ వేదికగా 72వ అంతర్జాతీయ మిస్ వరల్డ్ పోటీలు జరుగనున్నాయి. మే 7వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు సంబంధించిన అందాల భామలు పాల్గొనను న్నారు. ఈక్రమంలో బేగంపేట్ టూరిజం ప్లాజాలో గురువారం మిస్ వరల్డ్ పోటీలకు చెందిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, టీజీటీడీసీ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, టూరిజం సెక్రటరీ స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ - మిగతా3లో



## ఎయిర్ లైన్స్‌లో

# ఇండిగో హవా

- 5 లక్షల చేరువలో ఎయిర్ ట్రాఫిక్
- మధ్య తరగతి ప్రజలను ఆకర్షించేందుకు ఎయిర్ లైన్స్ కంపెనీలు ప్రయత్నిస్తూనే ఉంటాయి.
- చాలా కంపెనీలు పలు రకాల వ్యూహాలను రచిస్తూనే ఉన్నాయి
- సంపన్న దేశాల మాదరి భారత్ లో ఎయిర్ లైన్స్ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు

## ప్రతి తెలంగాణ బిడ్డకు

# గుండె ధైర్యం ఈ గులాబీ జెండానే

- శూన్యం నుంచి సునామీ సృష్టించి తెలంగాణ సాధించిన మహా నాయకుడు కేసీఆర్
- వానపాములు కూడా నాగుపాముల్లా బుస కొడుతున్నాయి.. సీఎం రేవంత్‌పై కేటీఆర్ సెటైర్లు
- అసూయ, ద్వేషం, ఆశ.. పార్టీ ఓటమిపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- ఏపీ కలిపి చూస్తే మన చరిత్ర సుదీర్ఘమైనది
- ఈ దేశంలో చాలా కాలం దశాబ్దాల పాటు తెలుగువారిని మద్రాసీలు



అగ్నిధారన్యూస్ సూర్యాపేట

బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు.. 2001లో గులాబీ జెండా ఎగురవేసి ఒక్కడిగా బయల్దేరి శూన్యం నుంచి సునామీ సృష్టించి తెలంగాణ సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ పార్టీ కోసం రక్తం ధారపోస్తున్న అన్నదమ్ముళ్లకు, అక్కాచెల్లెళ్లకు హృదయపూర్వక వందనాలు. ఇది అరుదైన సందర్భం. తెలుగు రాజకీయాలు.. తెలంగాణ, ఏపీ కలిపి చూస్తే మన చరిత్ర సుదీర్ఘమైనది. ఈ దేశంలో చాలా కాలం దశాబ్దాల పాటు తెలుగువారిని మద్రాసీలు అని పిలిచేవారు. కానీ నందమూరి తారకరామారావు టీడీపీ స్థాపించి తెలుగువారి గొప్పతనాన్ని ఎలుగెత్తి చాటారు. ఆ తర్వాత ఈ దేశంలో తెలంగాణ కంటూ ప్రత్యేక అస్తిత్ ఉందని, పౌరుషాల గడ్డ ఉన్నది అని ఎలుగెత్తి చాటిన నాయకుడు కేసీఆర్. - మిగతా3లో



## నక్సల్స్‌కు అమిత్‌షా

# వార్నింగ్

- లొంగిపోయేందుకు మావోయిస్ట్‌లకు కేంద్రం అవకాశం ఇస్తుంది
- కాదు కూడదు అంటే వారి పట్ల కేంద్రం కఠినంగా వ్యవహరిస్తోంది
- వచ్చేదాది మార్చి నెల లోపు నక్సలిజాన్ని అంతచేస్తాం

అగ్నిధార

# ఆటోమొబైల్ మార్కెట్‌ను శాసిస్తున్న భారత్



**ముంబై :** దేశంలో ఆటోమొబైల్ పరిశ్రమలో మారుతీ సుజుకీ అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ. ఇది ప్రధానంగా పేద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని కార్లను విడుదల చేస్తుంది. ధర చాలా వరకు అందుబాటులో ఉంచడం దీని ప్రత్యేకత. అందుకే గత దశాబ్దాల కాలంగా కూడా మారుతీ అంటే ప్రజలకు ఎనలేని అభిమానం. కారు కొనాలని కోరిక ఉండి కొనలేక భాదపడుతున్న వారికీ మారుతీ తక్కువ ధరలోనే తన ప్రసిద్ధ మోడళ్లను అందిస్తూ సొంత కారు కలిగి ఉండాలనే కోరికను నెరవేర్చుతుంది. అమ్మకాల్లో ప్రతేడాది కూడా మొదటి స్థానంలో నిలవడం మారుతీకే చెందుతుంది. మార్కెట్లో చాలా కార్ల తయారీ కంపెనీలు ఉన్నప్పటికీ మారుతి సుజుకీ కార్లంటేనే మన దేశంలో చాలా మందికి ఇష్టం. సాధారణంగా ఏ రంగంలో అయినా పోటీ అనేది కామన్ గా ఉంటుంది. అయితే ఆటోమొబైల్ రంగంలో ఇది మరికాస్త ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఉత్పత్తి, ఆదాయం పొందడంలో ఎవరికీ వారు పోటీగానే ఉంటారు. ఆటోమొబైల్ రంగంలో ప్రధాన తయారీదారులుగా యూరోపియన్, అమెరికన్, జపనీస్, కొరియన్, చైనా దేశాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ప్రపంచ ఆటోమొబైల్ పరిశ్రమలో అగ్ర స్థానంలో ఉన్న టాప్ కంపెనీలను గురించి తెలుసుకుందాం.

టయోటా : జపాన్లో అత్యధికంగా 40శాతం మార్కెట్ షేర్ తో టయోటా కార్లే ఉంటాయి. కిచిరో టయోడా 1937లో దీన్ని స్థాపించారు.ప్రస్తుతం మన ఇండియాలో మారుతి సుజుకీ భాగస్వామ్యంతో కార్లను విక్రయిస్తుంది.

మెర్సిడెస్ బెంజ్ : కాస్టీ కార్లకు పెట్టింది పేరు మెర్సిడెస్ బెంజ్. జర్మనీకి చెందిన కార్ల్ బెంజ్, గొట్టి లీబ్ డెయిమ్లర్ మెర్సిడెస్ బెంజ్ ను నెలకొల్పారు. 1926లో ఈ కంపెనీ ఉత్పత్తి చేసిన తొలికారు మార్కెట్లోకి వచ్చింది.

బుగాటి : లగ్జరీ కార్లను ఉత్పత్తి చేయడంతో దీనికి సాటి మరొకటి లేదు. 1909లో ఫ్రాన్స్కి చెందిన ఎట్టోర్ బుగాటి ఈ కంపెనీని ఏర్పాటు చేశారు. స్పోర్ట్స్ కార్లను ఈ సంస్థ ఉత్పత్తి చేస్తుంటుంది.

బీఎండబ్ల్యూ : సెలబ్రిటీలు కోరుకునే కారు ఇది. కార్ల్ రాప్, గుస్తోవ్ ఓట్టో 1916లో జర్మనీలో బీఎండబ్ల్యూ కంపెనీనీ స్థాపించారు. ఈ సంస్థ ప్రారంభంలో ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్లను తయారుచేసేది.

లంబోరిని : స్టేటస్ సింబల్ గా కార్లను వాడాలనుకునే వారు ఈ కంపెనీ కార్లను కొనుగోలు చేస్తుంటారు. లంబోర్గిని మెరుష్షియో 1963లో ఇటలీలో స్థాపించారు. లగ్జరీ కార్లను ఈ సంస్థ ఉత్పత్తి చేస్తుంటుంది.

రోల్స్ రాయ్స్ : 1906లో బ్రిటిష్కి చెందిన చార్లెస్ రోల్స్, హెన్రీ రాయ్స్ రూపొందించిన లగ్జరీ కార్ల కంపెనీ ఇది. వీరి పేర్ల మీదుగానే రోల్స్ రాయ్స్ అయ్యింది. ఈ కార్లు ధరకు తగ్గట్లే రాయల్ లుక్ ను కలిగి ఉంటాయి.

ఆడి : జర్మనీకి చెందిన ఆగస్ట్ హోర్స్ అనే వ్యక్తి 1909లో ఈ సంస్థను నెలకొల్పారు. ఫోక్స్ వాగన్ గ్రూప్ కు చెందిన సంస్థ ఇది.

టెస్లా : 2003లో మార్టిన్ ఎబహార్ట్, మార్క్ టార్పెన్నింగ్ కలిసి టెస్లాను స్థాపించారు. 2004లో ఎలాన్ మస్క్ టెస్లాలో పెట్టుబడిదారుడిగా చేరి 2008కి సీఈఓ స్థాయికి ఎదిగారు. ఇప్పుడు టెస్లా మస్క్ సొంతం.

ల్యాండ్ రోవర్ : 1947లో జాగ్వార్ ల్యాండ్ రోవర్ అనే వ్యక్తి బ్రిటన్లో ఈ కంపెనీని స్థాపించారు. తొలి కారు 1948లో మార్కెట్లోకి వచ్చింది. 2008లో టాటా ఈ సంస్థని కొనుగోలు చేసింది.

# ఎయిర్ లైన్స్‌లో ఇండిగో హవా




**ముంబై :** జీవితంలో ఒక్కసారి అయినా విమానం ఎక్కాలని చాలా మంది కోరుకుంటూ ఉంటారు. కానీ విమాన ప్రయాణం ఖర్చుతో కూడుకున్న పని కాబట్టి చాలా మందికి అందనంత దూరంలో ఉంటుంది. మధ్య తరగతి ప్రజలను ఆకర్షించేందుకు ఎయిర్ లైన్స్ కంపెనీలు ప్రయత్నిస్తూనే ఉంటాయి. ఇందుకోసం చాలా కంపెనీలు పలు రకాల వ్యూహాలను రచిస్తూనే ఉన్నాయి. సంపన్న దేశాల మాదరి భారత్ లో ఎయిర్ లైన్స్ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థలో భారత్ దూసుకుపోతుంది. ఇప్పటికే ప్రపంచంలో 4వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్, ఈ దశాబ్ధం చివరి నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నట్లు పలు అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉంటే మరోవైపు భారత విమానయాన రంగం కూడా గత పదేళ్ల కాలంలో బలమైన వృద్ధిని సాధించింది. ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్ గా భారత్ అవతరించింది. పదేళ్ల కిందట 5వ స్థానంలో ఉన్న డొమెస్టిక్ ఎయిర్‌లైన్ మార్కెట్ ఇప్పుడు మూడో స్థానానికి చేరుకుంది.పదేళ్ల కిందట భారత్ దాదాపుగా ఎనిమిది మిలియన్ల సీట్లతో 5వ డొమెస్టిక్ ఎయిర్ లైన్ మార్కెట్‌గా ఉండేది. ఇండోనేషియా 4వ స్థానంలో, బ్రెజిల్ 3వ స్థానంలో ఉండేవి. అమెరికా, చైనాలు వరుసగా తొలి రెండుస్థానాలను ఆక్రమించుకున్నాయి. ప్రస్తుతం అమెరికా, చైనాల తర్వాత భారత్ మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్ గా అవతరించింది.బ్రెజిల్, ఇండోనేషియాలను దాటి ఏప్రిల్ 2024లో 15.6 మిలియన్ సీట్ల ఎయిర్‌లైన్ సామర్థ్యంలో మూడో స్థానానికి చేరినట్లు సంబంధిత శాఖ చేరుకుంది. ప్రస్తుత విమానయాన మార్కెట్లో దేశీయ ఎయిర్ లైన్స్ సంస్థలు ఎంతెంత వాటా కలిగి ఉన్నాయో చూద్దాం. ఇండిగో 65.2శాతం, ఎయిర్ ఇండియా 25.7శాతం, అకాసా ఎయిర్ 4.7శాతం, స్పైస్ జెట్ 3.2శాతం, అలియన్స్ ఎయిర్ లైన్స్ 0.6శాతం, స్టార్ ఎయిర్ 0.4శాతం, ఫ్లై 91 0.1శాతం, ఇతర కంపెనీలు 0.1శాతంగా ఉన్నాయి.గత పదేళ్లో ఇండిగో దాని మార్కెట్ వాటాను రెట్టింపు చేసుకుంది. 2014లో 32 శాతం కెపాసిటీ నుంచి నేడు అది 62శాతానికి పెరిగింది. మిగిలిన మార్కెట్ కేవలం 0.7 శాతం మాత్రమే వృద్ధి చెందింది. అయితే ఇండిగోలో దేశీయ సామర్థ్యం వృద్ధి రేటు వార్షికంగా 13.9 శాతంగా ఉందని వెల్లడించింది. గతేడాది నవంబర్ 19న ఒక్కరోజులోనే భారత్‌లో విమానయాన సంస్థలు 4,56,910 మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చాయి. కోవిడ్ తర్వాత ఇదే అత్యధిక సింగిల్ డే ఎయిర్ ట్రాఫిక్. గత పదేళ్లలో దేశంలోని విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 157కి పెరిగింది.

# 'కోర్టులోనే తేల్చుకుంటా'.. దిశ కేసుపై ఆదిత్య ఠాక్రే!

**ముంబై:** ఐదేళ్ల క్రితం చనిపోయిన నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశ సాలియన్ కేసులో ఊహించని మలుపు తిరిగింది. దిశ సాలియన్ ముంబైలోని ఓ భవనం నుంచి పడిపోవడంతో మరణించారు. పోలీసులు ప్రమాదవశాత్తూ సంభవించిన మరణంగా అప్పట్లో కేసు నమోదు చేశారు. తాజాగా శివసేన యూబీటీ ఎమ్మెల్యే ఆదిత్య ఠాక్రే, ఇతరులపై కేసు నమోదు చేయాలని దిశ తండ్రి సతీశ్ సాలియన్ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. తన కుమార్తెది ప్రమాదవ శాత్తూ జరిగిన మరణం కాదని, ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టి, హతమార్చారని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై ఆదిత్య ఠాక్రే స్పందించారు. న్యాయ స్థానంలోనే తేల్చుకుంటానని స్పష్టం చేశారు.

**కేసు పూర్వాపరాలను పరిశీలిస్తే**

దిశ సాలియన్ జూన్8,2020 ముంబైలోని మలాడ్ అనే ప్రాంతానికి చెందిన అపార్ట్‌మెంట్ 14వ ఫ్లోర్ నుంచి కింద పడి చనిపోయారు. విచారణ చేపట్టిన పోలీసులు యాక్సిడెంటల్ డెత్ రిపోర్ట్‌లో(ఏడీఆర్)ప్రమాదవశాత్తూ మరణించినట్లు కేసు నమోదు చేశారు. సరిగ్గా ఆ ఘటన జరిగిన ఆరురోజుల తర్వాత బాంద్రాలోని తన ఫ్లాట్‌లో సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ అనుమానాదాస్పద స్థితిలో మరణించారు.

**దిశ సాలియన్ తండ్రి సంచలన ఆరోపణలు**

దిశ సాలియన్, సుశాంత్ సింగ్ రోజుల వ్యవధిలో ఇద్దరూ అనుమానాస్పదంగా మరణించడంపై పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ప్రమాదవశాత్తూ పడి చనిపోయినట్లు తేల్చారు. పోలీసుల దర్యాప్తుపై దిశ తండ్రి సైతం సంతృప్తిని వ్యక్తం చేశారు. తమ కుమార్తె మరణంలో ఎలాంటి అనుమానం లేదని, కేసు దర్యాప్తుపై పూర్తిగా సంతృప్తిని వ్యక్తం చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే అనూహ్యంగా ఐదేళ్ల తర్వాత దిశ సాలియన్ కేసు ఊహించని మలుపు తిరిగింది. గురువారం దిశ తండ్రి సతీష్ సాలియన్ సంచలన ఆరోపణలు చేస్తూ బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

**కింద పడితో ఒక్క దెబ్బకూడా తగల్లేదంట**

ఆ పిటిషన్‌లో జూన్ 8,2020లో దిశ తన ఇంట్లో పార్టీని ఏర్పాటు చేసిందని,ఆ పార్టీకి శివసేన యూబీటీ ఎమ్మెల్యే ఆదిత్య ఠాక్రే, అతని బాడీ గార్డ్‌లు, నటులు సూరజ్ పంచోలి, డినో మోరియాలు పాల్గొన్నారని తెలిపారు. పార్టీలో తన కుమార్తె సామూహిక అత్యాచారానికి గురైందని, బలవంతంగా, క్రూరంగా లైంగిక వేధింపులకు గురైంది' అని ఆమె తండ్రి పిటిషన్‌లో పేర్కొన్నారు. అదే సమయంలో పలు అనుమానాలు వ్యక్తం చేశారు. కిందపడి దిశ చనిపోయిందని చెబుతున్నప్పటికీ ఆమె శరీరంలో ఒక్క ఫ్రాక్చర్ కూడా లేదని పిటషన్‌లో పేర్కొన్నారు. ఘటనా స్థలంలో రక్తం లేదని అన్నారు.

**అటాప్సీ రిపోర్ట్‌పై అనుమానం**

కేసులో నిందితుల్ని రక్షించేందుకు రాజకీయ పలుకుబడితో దిశ అటాప్సీ రిపోర్ట్‌ను సైతం మార్చారని తెలిపారు. అందుకు ఫోటోగ్రాఫిక్ సాక్ష్యాలే నిదర్శనమన్నారు. నిందితుల్ని కేసు నుంచి భయటపడేసేందుకు రాజకీయ పలుకుబడితో పోలీస్ శాఖ దిశ ప్రమాదవశాత్తూ మరణించారని బలం చేకూరేలా అటాప్సీ రిపోర్ట్‌ను మార్చారని పిటీషన్‌లో వెల్లడించారు. అంతేకాదు, ఫోరెన్సిక్ సాక్ష్యాలు నాశనం చేయడం, సీసీటీవీ ఫుటేజీలను మార్చడం, పోస్టుమార్టం రిపోర్ట్‌పై ఎలాంటి అనాలసిస్ చేయకుండా హడావిడిగా దహన సంస్కారాలు చేశారని, పొలిటికల్ లీడర్ల ప్రోద్భలంతో పోలీసులు కేసును నీరు గార్చారని చెప్పారు.

**పిటిషన్‌లో సుశాంత్ గురించి ప్రస్తావిస్తూ**

దిశ సాలియన్ తండ్రి సతీష్ సాలియన్ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో నటుడు సుంశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణాన్ని ప్రస్తావించారు. మరణించిన రోజే సుశాంత్ సింగ్ భౌతికకాయానికి పోస్టుమార్టం నిర్వహించారు.కానీ తన కుమార్తె డెడ్ బాడీని 50 గంటలు, అంతకంటే ఎక్కువ సమయం తీసుకుని పోస్టు మార్టం నిర్వహించారు. పోస్టు మార్టం ఆలస్యం వెనక లైంగిక దాడి సాక్ష్యాల్ని ధ్వంసం చేయడం, ప్రధాన నిందితుడు ఆదిత్యా ఠాక్రేను రక్షించే ప్రయత్నం చేసినట్లు మరిన్ని ఆరోపణలు చేశారు.

**సీబీఐకి అప్పగించాలి**

కాబట్టి, తన కుమార్తె దిశా మృతిపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) స్వాధీనం చేసుకుని సమగ్ర దర్యాప్తు జరపాలని విజ్ఞప్తి చేశారు. అందుకు, 2023లో మానవ హక్కుల సంఘం నేత, సుప్రీం కోర్టు,హై కోర్టు లిటిగెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రషీద్ ఖాన్ పఠాన్ దాఖలు చేసిన మునుపటి పిటిషన్‌తో తాను దాఖలు చేసిన ఈ కొత్త పిటిషన్‌ను అనుసంధానించాలని అభ్యర్థించారు. దిశ మరణంపై ముంబై పోలీసు చీఫ్‌కి రషీద్ ఖాన్ పఠాన్ ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులో దిశా మరణంలో నిందితులుగా ఉన్న వ్యక్తిలపై హత్యానేరం కింద అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. ఆ ఫిర్యాదును సైతం పరిగణలోకి తీసుకోవాలని కోర్టుకు విన్నవించారు. 2023లో మహారాష్ట్ర ప్రభుత్వం దిశ మరణంపై ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసింది. కానీ సిట్ దర్యాప్తు అధికారులు దిశ సాయిలిన్ రిపోర్టు ఇంకా సమర్పించలేదు.

**అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం**

దిశ సాలియన్ తంత్రి సతీష్ సాలియన్ తన కుమార్తె మరణంపై అనుమానం వ్యక్తం చేస్తూ ఐదేళ్ల తర్వాత 228 పేజీల పిటిషన్‌ను దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై శివసేన(యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అనుమానం వ్యక్తం చేశారు. ఐదేళ్ల క్రితం దిశ మరణిస్తే.. ఇప్పుడే పిటిషన్ ఎందుకు దాఖలు చేశారని ప్రశ్నించారు. మొఘలు చక్రవర్తి ఔరంగజేబ్ సమాధిని తొలగించాలన్న వివాదం మహారాష్ట్రను కుదిపేస్తున్నది.

## మావోలకు గట్టి ఎదురుదెబ్బ




**ఛత్తీస్‌గఢ్ :** మావోయిస్టులకు మరోసారి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ – దంతేవాడ జిల్లా సరిహద్దులో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ – దంతేవాడ జిల్లా సరిహద్దులోని గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌కు జాయింట్ టీమ్ బయలుదేరింది. ఆపరేషన్ సమయంలో భద్రతబలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో గురువారం ఉదయం 7 గంటల నుంచి మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య నిరంతర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది మావోయిస్టులు మరణించగా.. ఘటనస్థలంలో భారీగా ఆయుధాలు లభ్యమయ్యాయి. ఎన్‌కౌంటర్ స్థలం నుంచి భారీ మొత్తంలో ఆటోమేటిక్ ఆయుధాలు, మందుగుండు సామగ్రితో పాటు పద్దెనిమిది మంది నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బీజాపూర్ డీఆర్జీకి చెందిన ఒక సైనికుడు ఎన్‌కౌంటర్‌లో వీరమరణం పొందాడు. ఘటనా స్థలంలో ఎన్‌కౌంటర్, సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇక... వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బతగులుతోంది. ఆపరేషన్ ఖగార్ పేరుతో మావోయిస్టు పార్టీని పూర్తిగా నిర్మూలించేందుకు చేపట్టిన ఆపరేషన్ దూకుడుగా కొనసాగుతోంది. ఈరోజు బీజాపూర్‌లో అతిభారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇప్పటి వరకు 22 మంది మావోలు హతమవగా.. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలం చుట్టూ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో మావోయిస్టు పార్టీలను వచ్చే ఏడాది మార్చి 31 నాటికి పూర్తిగా నిర్మూలిస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శపథంలో భాగంగా గత ఏడాది జనవరిలో ఆపరేషన్ కగార్ మొదలైంది. ఇప్పటి వరకు 300లకు పైగా మావోయిస్టులు హతమైనట్లు కేంద్ర హోంశాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణ సరిహద్దుగా ఉన్న బీజాపూర్ జిల్లాలో పెద్దఎత్తున ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ముఖ్యంగా మావోయిస్టు కంచుకోటగా ఉన్న బస్తర్ ప్రాంతమే టార్గెట్‌గా ఆపరేషన్ కొనసాగుతోంది. అటు తెలంగాణలో కూడా భారీ హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఛత్తీస్‌గఢ్‌లో భారీగా అణచివేత ఉండటంతో తెలంగాణలో మావోయిస్టులు ప్రవేశించకుండా గ్రౌహౌండ్స్ బలగాలు కూంబింగ్ చేస్తున్నారు.

## అసెంబ్లీలో ఏమిటిది అధ్యక్షా..



**పాట్నా, మార్చి 20:** బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇటీవల తన విపరీత ప్రవర్తనతో వార్తల్లో నిలుస్తూ వస్తున్నారు. తాజాగా మరోసారి బిహార్ సీఎం నితీష్ కుమార్ వార్తల్లో నిలిచారు. ఇంతకీ ఏమైందంటే.. బిహార్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతోన్నాయి. ఆ క్రమంలో గురువారం రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) సభ్యుడు సుగయ్ యాదవ్.. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సెల్ ఫోన్ చూస్తూ.. ప్రజా పంపిణి వ్యవస్థకు సంబంధించిన ప్రశ్నలను ఆయన అడుగుతున్నారు. సభలో సభ్యుడు సెల్ ఫోన్‌ను వినియోగించడాన్ని గమనించిన సీఎం నితీష్ కుమార్ ఆగ్రహం కట్టలు తెంచుకొంది. సభలో సభ్యుడు మొబైల్ వాడడంపై ఆయన తీవ్ర అభ్యతరం వ్యక్తం చేశారు. సభలోకి మొబైల్ తీసుకు రాకుడదనే నిబంధన ఉందని ఈ సందర్భంగా సీఎం నితీష్ కుమార్ గుర్తు చేశారు. సభలోకి సభ్యులు ఎవరు మొబైల్ తీసుకు రాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అసెంబ్లీ స్పీకర్‌ను ఆయన కోరారు. గత పదేళ్లలో సెల్ ఫోన్ వాడకం బాగా పెరిగిందన్నారు. సెల్ ఫోన్ ఇలా వినియోగిస్తే.. భూమి త్వరలో నాశనం అవుతుందన్నారు. సభకు ఎవరైనా మొబైల్ తీసుకు వస్తే.. నిర్ధాక్షణ్యంగా వాటిని బయట పడేయాలని అసెంబ్లీ స్పీకర్‌కు సీఎం నితీష్ కుమార్ సూచించారు. ఇక ఈ అంశంపై ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ తన సోషల్ మీడియా ఎక్స్ ద్వారా స్పందించారు. మొబైల్ ఫోన్ల వినియోగం వల్ల ప్రపంచం 10 సంవత్సరాల్లో నాశనం అవుతుందని సీఎం నితీష్ కుమార్ చెబుతున్నారన్నారు. అయితే పర్యావరణ పరి రక్షణ కోసం.. అసెంబ్లీని కాగిత రహితంగా ప్రభుత్వం మార్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో సభలో సభ్యులు అడిగే ప్రశ్నలు.. వాటికి సమాధానాలు ఇవ్వాలంటే.. సెల్ ఫోన్ లేదా ట్యాబ్ వినియోగించాల్సి ఉందన్నారు. కానీ కంప్యూటర్ అంటే తెలియని బిహార్ సీఎం నితీష్ కుమార్‌కు.. సెల్ ఫోన్ సైతం సమస్యగా మారిందని వ్యంగ్యంగా అన్నారు. బిహార్‌కు టెక్నాలజీ వ్యతిరేకి, యువత, విద్యార్థులు, మహిళలకు వ్యతిరేకి అయిన సంప్రదాయవాది అయిన ముఖ్యమంత్రి ఉండడం దురదృష్టకరమని తేజస్వీ యాదవ్ అభివర్ణించారు. సీఎం నితీష్ కుమార్ వ్యాఖ్యలను తేజస్వీ యాదవ్ ఖండించారు.

## నక్సల్స్‌కు అమిత్‌షా వార్నింగ్



**ఢిల్లీ :** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నక్సల్స్‌కు హెచ్చరికలు జారీ చేశారు. లొంగిపోయేందుకు మావోయిస్ట్‌లకు కేంద్రం అవకాశం ఇస్తుంది. కాదు కూడదు అంటే వారి పట్ల కేంద్రం కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. వచ్చేడాది మార్చి నెల లోపు నక్సలిజాన్ని అంతచేస్తామని పునరుద్ఘాటించారు. గురువారం, ఛత్తీస్ ఘఢ్ దండకారణ్యంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు జరిపిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్‌లలో 22మంది (అమిత్‌షా ట్విట్ చేసే సమయానికి)మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌పై అమిత్‌షా ఎక్స్ వేదికగా స్పందించారు. 'నక్సల్ భారత్ ముక్త్ అభియాన్' భారత సైనికులు మరో విజయం సాధించారు. ఛత్తీస్ ఘఢ్ రాష్ట్రం బిజాపుర్,కంఖేర్ రెండు వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహించిన కూంబింగ్‌లో 22మంది నక్సల్స్ మరణించారు. కేంద్రం నక్సల్స్ లొంగిపోయేందుకు అవకాశం ఇస్తుంది. కాదు కూడదు అంటే.. వారిపట్ల కేంద్రం కఠినంగా వ్యవహరిస్తోందని హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి లోపు నక్సల్స్ రహిత దేశంగా భారత్‌ను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

# ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా..

-మొదటిపేజీ తరువాయి
లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి అందాల భామలు వస్తారని తెలిపారు.

**ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా..**

తెలంగాణ గురించి ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఇది మంచి అవకాశమని మంత్రి జూపల్లి కృష్ణారావు అభివర్ణించారు. ఈ పోటీల్లో పాల్గొనే వారితో పాటు వేలాది మంది దేశ విదేశాలకు చెందిన వారు తెలంగాణకు వస్తారని అన్నారు. ఈ వేదిక వల్ల నిరంతరంగా పర్యాటక రంగానికి సంబంధించి రాబడి పెరుగుతుందని తెలిపారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించగలమని అన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.54 కోట్లు పెట్టుబడి పెట్టామని చెప్పారు. అందులో సగమే ప్రభుత్వం కేటాయిస్తుందని..మరో సగం ప్రమోటర్‌ల నుంచి సేకరిస్తామని స్పష్టం చేశారు. ఇది చరిత్రాత్మక కార్యక్రమమని.. సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ నెలవు అని వ్యాఖ్యానించారు. మహిళల అంతః సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయడం మిస్ వరల్డ్ పోటీల ఉద్దేశమని అన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు.
తెలంగాణలో మహిళలకు అన్ని రంగాల్లో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారం, పర్యాటక అందాలను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పుకొచ్చారు. సౌత్ కొరియా స్క్విడ్ గేమ్, బీటీఎస్ బ్యాండ్ లాంటివి దేశ ఎకానమీకి ఎంతో ఉపయోగపడ్డాయని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ పెరు ప్రఖ్యాతులతో పాటు ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తుందని భావిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ప్రపంచ స్థాయి పెట్టుబడులు ఆకర్షించేందుకు ఇది మంచి అవకాశమని తెలిపారు రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ఈ అందాల పోటీలను మహిళా సాధికారతకు ప్రతీకగా చూడాలని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శించేందుకు, రాజకీయ కోణంలో ఈ పోటీలను చూడటం సరికాదని మంత్రి జూపల్లి కృష్ణారావు హితవు పలికారు.



**భారతదేశానికి చాలా ప్రాధాన్యత ఉంది: క్రిస్టినా పిజ్కోవా**

బేగంపేట్ టూరిజం ప్లాజాలో ఇవాళ జరిగిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా పాల్గొని సందడి చేశారు. నమస్తే ఇండియా అంటూ 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా పలకరించింది. అతిథులు చాలా గొప్పగా స్వాగతం చెప్పారని అన్నారు. తన ప్రయాణంలో, తన హృదయంలో భారతదేశానికి చాలా ప్రాధాన్యత ఉందని తెలిపారు. భారత కల్చర్, ఆర్ట్స్ చాలా గొప్పగా ఉంటాయని వివరించారు. భారతదేశం చాలా ఇన్‌స్పైరింగ్ అని తెలిపారు. భారత్ విలువలను బోధిస్తుందని.. భిన్నత్వంలో ఏకత్వానికి ఎంతో గొప్ప భావన ఉందని చెప్పుకొచ్చారు. ఎన్నో భాషలు ఉన్నా అంత ఒక్కటిగా ఉండటం భారతదేశం స్ఫూర్తి అని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీలు కూడా అంతే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని చెప్పారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించడం మంచి అనుభూతిని ఇచ్చిందని క్రిస్టినా పిజ్కోవా పేర్కొన్నారు.

**తెలంగాణలో గొప్ప కట్టడాలు: స్మితా సభర్వాల్**

తెలంగాణ త్రిలింగ దేశంగా ప్రాముఖ్యత కలిగిందని సీనియర్ ఐఏఎస్, తెలంగాణ పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ తెలిపారు. ఈ ప్రాంతానికి 2500 ఏళ్ల చరిత్ర ఉందని ఉద్ఘాటించారు. రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్లలో ఎంతో వృద్ధి సాధించామని చెప్పారు. రామప్ప, వేయి స్థంభాల ఆలయం, చార్మినార్, గోల్కొండ కోట లాంటి ఎన్నో గొప్ప కట్టడాలు ఇక్కడ ఉన్నాయని అన్నారు. మే నెలలో జరుగనున్న మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా నిర్వహించనున్నామని చెప్పారు. మెడికల్ టూరిజంలో తెలంగాణకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. సినిమా, ఆహార రంగాల్లో తెలంగాణకు పెట్టింది పేరని చెప్పారు. అత్యంత సురక్షిత పర్యాటక ప్రాంతం తెలంగాణ అని స్మితా సభర్వాల్ పేర్కొన్నారు.

# ప్రతి తెలంగాణ బిడ్డకు గుండె ధైర్యం ఈ గులాబీ జెండానే

-మొదటిపేజీ తరువాయి
ఎన్టీఆర్ పేరు ఎందుకు తీసుకున్నానంటే ప్రత్యేక సందర్భం ఉంది. రెండే రెండు పార్టీలు విజయవంతంగా 25 ఏండ్ల పైచిలుకు ప్రస్థానాన్ని కొనసాగించాయి. టీడీపీ, బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ ప్రజల గుండెల్లోంచి పుట్టిన పార్టీ గులాబీ పార్టీ అని కేటీఆర్ తెలిపారు. ఒకసారి వెనక్కి తిరిగి చూస్తే 2001లో ఆనాడు కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఏమున్నది..? ఆయనకు 46 ఏండ్ల వయసు. ఒక రాజకీయ పార్టీ పెట్టాలంటే దుస్సాహసం ఉండాలి. నాడు వదేండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ, ఎన్డీఏ ప్రభుత్వం బీజేపీ ఒక వైపు ఉన్నారు. మూడో వైపు అదే ఎన్డీఏకు కన్వీనర్‌గా ఉంటూ ఏపీ ముఖ్యమంత్రిగా ఉంటూ.. ఢిల్లీలో చక్రం తిప్పుతూ చంద్రబాబు ఒక వైపు ఉన్నాడు. అదే మాదిరిగా తెలంగాణ అంశం 30 ఏండ్లు మరుగునపడ్డ అంశం. 1971లో తెలంగాణ ప్రజాసమితి అనే పార్టీ 11 ఎంపీలు గెలిచి మళ్లీ కాంగ్రెస్ పార్టీలో కలిపోయింది. తెలంగాణ ప్రజా సమితి కాంగ్రెస్‌లో విలీనం కావడంతో తెలంగాణ సమాజానికి నమ్మకం లేని పరిస్థితిలో 2001లో గులాబీ జెండా ఎగురేసి.. ఒక్కడిగా బయల్దేరి శూన్యం నుంచి సునామీ సృష్టించి తెలంగాణ సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ పేర్కొన్నారు.

**వానపాములు కూడా నాగుపాముల్లా బుస కొడుతున్నాయి**

రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భూమికి మూడు ఫీట్లు ఉన్నోడు కూడా అసెంబ్లీలో చాలాచాలా మాట్లాడుతున్నాడని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డి ఒక రాజకీయ పిగ్మి. కేసీఆర్ మోకాలి ఎత్తుకు సరిపోనోడు కూడా ఆహా ఓహో అని గర్జిస్తున్నాడు. గ్రామ సింహాలు కూడా సింహాల్లాగా ఎగురుతున్నాయి. వానపాములు కూడా నాగుపాముల్లాగా బుస కొడుతున్నాయి. అలాంటి పరిస్థితి రాష్ట్రంలో వచ్చింది. 2001లో గులాబీ జెండా ఎగురేసి.. ఒక్కడిగా బయల్దేరి శూన్యం నుంచి సునామీ సృష్టించి తెలంగాణ సాధించిన మహా నాయకుడు కేసీఆర్. ఇది ఏ రాజకీయ మరగుజ్జు ఔనన్నా కాదన్నా.. వానపాములు నాగుపాములై బుసకొట్టినట్టు యాక్టింగ్‌లు చేసినా కేసీఆర్ అనవాళ్లు చెరిపేస్తామని డైలాగులు కొట్టినా.. చరిత్ర చెరిపేయలేని సత్యం ఏదంటే కేసీఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రం లేదు అనేది అక్షర సత్యం. ఎవరు ఔనన్నా కాదన్నా ఇది వాస్తవం. కేసీఆర్ వెంట ఎందరో నడిచారు. ఎందరో ఆత్మబలిదానాలు చేసుకున్నారు. చివరకు చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ తెలంగాణను సాధించారు అని కేటీఆర్ తెలిపారు.



**ప్రతి తెలంగాణ బిడ్డకు గుండె ధైర్యం ఈ గులాబీ జెండానే : కేటీఆర్**

ప్రతి తెలంగాణ బిడ్డకు గుండె ధైర్యం ఈ గులాబీ జెండానే అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ రజోత్సవాల వేడుకల నేపథ్యంలో సూర్యాపేటలో ఏర్పాటు చేసిన పార్టీ బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. టీఆర్ఎస్ పార్టీ ప్రారంభించిన సమయంలో కేసీఆర్‌కు మనీ పవర్ లేదు.. మజిల్ పవర్ లేదు.. కుల బలం లేదు.. ధన బలం లేదు.. మీడియా లేదు. ప్రతికూల శక్తులన్నీ హైదరాబాద్‌లో అడ్డా పెట్టి తొక్కి పారేస్తాం అని హుంకరింపులు. ఈరకమైన వాతావరణంలో ఒక్కడిగా బయల్దేరిన సమయంలో ఆయనకు కొందరు తోడుగా నిలిచారు. అలా ఒక్కొక్క అడుగేసుకుంటూ 14 ఏండ్ల శ్రమించి తెలంగాణను సాధించారు అని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మూడు ప్రాతల్లో విజయవంతమైంది. 14 ఏండ్లు ఉద్యమపార్టీగా విశ్వరూపం చూపించాం. ప్రజాస్వామ్యబద్ధంగా తమ కోరికలను ఎలా నెరవేర్చుకోవచ్చు అని చూపించాం. తెలంగాణ సాధించాం. ఆ తర్వాత పదేండ్ల పాటు ప్రజలు, రైతుల కోసం ఎలా పని చేయొచ్చు అని చేసి చూపించాం. అభివృద్ధిలో తెలంగాణను నంబర్ వన్ రాష్ట్రంగా నిలిపాం. 15 నెలల కిందట అధికారం పోయింది.. ప్రతిపక్షంలోకి వచ్చాం.. ఇక చిట్టి నాయుడు ఏం చెబుతున్నారు తనను బతకనిస్తలేరు అని అంటున్నాడు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల తరపున పోరాడుతున్న పార్టీ బీఆర్ఎస్ మాత్రమే. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రతి తెలంగాణ బిడ్డకు గుండె ధైర్యం ఈ గులాబీ జెండా అని ఘంటాపథంగా చెప్పొచ్చు. ఈ గులాబీ జెండా ఎగిరి 24 ఏండ్లు నిండి 25వ ఏడాదిలోకి వచ్చే నెల 27న అడుగుపెట్టబోతున్నామని కేటీఆర్ తెలిపారు.

**అసూయ, ద్వేషం, ఆశ..**
**పార్టీ ఓటమిపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు**

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు ఓ సింగర్ చెప్పినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. రామాయణంలో కట్టె, కొట్టె, తెచ్చె అన్నట్టు సింపుల్‌గా చెప్తా అని ఇలా చెప్పిండు.. బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడిపోవడానికి అసూయ, ద్వేషం, ఆశ పని చేశాయని చెప్పిండు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారు అని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు.కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ఇదివరకు ఎవరికి భార్యాలు పిల్లలు లేరట. ఈయనకు మాత్రమే ఉన్నారట. నాయకులను నీచంగా వికృతంగా మాట్లాడి.. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# హైడ్రాకు హైకోర్టు తలంటు... పెద్దవాళ్లవి మీకు కనపించవా...

**హైదరబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చారు. ఇప్పటికే వందల అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు నేలమట్టం చేశారు. అయితే హైడ్రా పూర్తిగా పక్షపాతంగా వ్యవహరిస్తుందని.. డబ్బున్న బిల్డర్లను వదిలేసి పేదల ఇండ్లను కూల్చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై పలువురు హైకోర్టును ఆశ్రయించగా.. పలు సందర్భాల్లో హైకోర్టు హైడ్రా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజాగా మరోసారి హైడ్రాపై తెలంగాణ హైకోర్టు ఫైరయింది పేదలకు చెందిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంతో సరిపెట్టడం కాదని.. పెద్దల నిర్మాణాలను తాకి చూడాలని హైడ్రాను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేసింది. పేదలకు వర్తించే చట్టాలు పెద్దలకు వర్తించవా? అని నిలదీసింది. సంపన్నులకు ఏమైనా ప్రత్యేక చట్టాలున్నాయా అని ప్రశ్నించింది. రికివాడల్లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసి పేపర్లలో ఫొటోలు వేయించుకోవడం కాదని.. సంపన్నులు ఉండే దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లో ఆక్రమణలనూ తొలగించాలని.. అప్పుడే ప్రజాప్రయోజనాలను పరిరక్షించినట్ల వుతుందని అన్నారుహైదరాబాద్ శివారు రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్‌లోని పలు సర్వే నంబర్లలో ఉన్న 6.10 ఎకరాల స్థలానికి సంబంధించి అక్రమ నిర్మాణాలంటూ స్థానిక ఎమ్మార్వో జారీ చేసిన నోటీసులను సవాలు చేస్తూ షామ్స్ ఫాతిమాఖాన్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. వక్ఫ్ బోర్డు సీఈవో రాసిన లేఖ ఆధారంగా వాల్టా చట్టం కింద ఎమ్మార్వో నోటీసులు జారీ చేయటం చెల్లదని పిటిషనర్ తరపు న్యాయ వాది వాదించారు. ప్రభుత్వ న్యాయవాది కలుగజేసుకొని.. మీరాలం చెరువు ఆక్రమణలపై ఇప్పటికే ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైందన్నారు. ఆ పిటిషన్‌లోని ఉత్తర్వుల ప్రకారం సదరు సర్వే నెంబర్లలోని ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.దీనిపై న్యాయమూర్తి జస్టిస్ భాస్కర్ రెడ్డి స్పందిస్తూ.. ఒకప్పుడు హైదరాబాద్ సిటీ ఆఫ్ లేక్స్‌గా ఉండేదని.. అప్పుడు 2,200 చెరువులుంటే ప్రస్తుతం 180 కూడా లేవని అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం చెరువుల పరిరక్షణకు హైడ్రా చర్యలు తీసుకుంటోందని.. కాకపోతే మురికివాడల్లోని పేదల అక్రమ నిర్మాణాలనే కాకుండా పెద్దలు చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చాలని సూచించింది. అప్పుడే ప్రజలకు మేలు చేసినట్లవుతుం దన్నారు. మీరాలం చెరువుకు సంబంధించి పిటిషనర్ అభ్యంత రాలు లేవనెత్తగా.. ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్త సర్వే నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. ఆ భూమి వక్ఫ్‌బోర్డుదని తేలితే ఆక్రమణల తొలగింపు బాధ్యత లను హైడ్రాకు కాకుండా వక్ఫ్‌బోర్డుకు వదిలేయాలంటూ పిటిషన్‌పై విచారణను హైకోర్టు మూసేసింది.

## కేడర్‌లో ఉత్సాహం

-మొదటిపేజీ తరువాయి
ఫలితాలతో తెలంగాణ రాష్ట్రం మొత్తం ఇదే వ్యూహంతో వెళ్లాలని బీజేపీ నేతలు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇదే ఉత్సాహంతో స్థానిక ఎన్నికల్లో పనిచేసేలా బీజేపీ హై కమాండ్ దిగువ స్థాయి నేతలకు దిశానిర్దేశం చేస్తోంది. సర్పంచ్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ పోటీ చేయాలని బీజేపీ హై కమాండ్ భావిస్తోంది. ఈ మేరకు దిగువ స్థాయి నేతలతో అగ్ర నాయకులు సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## అదంతా దుష్ప్రచారం

-మొదటిపేజీ తరువాయి
నాపై కోపం? రుణమాఫీ చేసినందుకా నాపై కోపం? 59వేల మంది ఉద్యోగాలు ఇచ్చినందుకా? నాపై కోపం అని ప్రశ్నించారు. అనంతరం, తెలిపారు. అనంతరం,బిల్డ్ నౌ పోర్టల్‌ను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి పదవిని చేపట్టడం కంటే జెడ్పీటీసీగా గెలిచినప్పుడే తనకు ఎక్కువ ఆనందం కలిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మొదటిసారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో 'ప్రజాపాలనలో కొలువుల పండుగ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల చాలామంది పదేళ్లు నష్టపోయారని ఆయన విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌తో పాటు కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందేనని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిదని ఆయన గుర్తు చేశారు. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు, బడుగుబలహీన వర్గాల వారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారని ఆయన అన్నారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అందుకే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలను ఇచ్చామని తెలిపారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని ఆయన అన్నారు. ఉద్యోగాలు ఇవ్వని వారికి ఓట్లు, ఉద్యోగాలు ఎందుకని యువత బీఆర్ఎస్‌ను ఓడించిందని అన్నారు. నిరుద్యోగుల బాధలు తనకు తెలుసని ఆయన అన్నారు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్‌లో ఉంచవద్దని ఆదేశించినట్లు చెప్పారు. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు వెల్లడించామని ఆయన అన్నారు.

## ఉగాది నుంచి రేషన్ పై సన్నబియ్యం

**హైదరాబాద్ :** రేషన్ కార్డు దారులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త. రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యం ఇచ్చేందుకు రేవంత్ ప్రభుత్వం రెడీ అయ్యింది. ఉగాది నుంచి రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించింది. అంతా అనుకున్నట్టు జరిగితే సూర్యాపేట జిల్లాలో సీఎం రేవంత్ ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించను న్నారు. ప్రస్తుతం రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం లబ్దిదారులకు ఇస్తున్నారు. చాలా మంది నిరుపేదలు వాటినే తింటున్నారు. పండగలు లేదా బంధువులు వచ్చినప్పుడు సన్నబియ్యం కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్‌లో సన్న బియ్యం కేజీ రూ. 50 నుంచి రూ.75 మధ్య పలుకుతోంది. అంత డబ్బు పెట్టి కొనకుండా రేషన్ కార్డులపై ఉచితంగా సన్నబియ్యం ఇవ్వనుంది ప్రభుత్వం.ఒక్కో సభ్యుడికి 6 కేజీల చొప్పున ఎంతమంది ఉంటే అన్ని ఆరు కిలోలు సన్న బియ్యాన్ని ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో సన్నబియ్యం ఏప్రిల్ ఒకటి నుంచి ఇవ్వాలని భావిస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ వర్గాలు వెల్లడించాయి. గోదాముల్లో సన్నబియ్యం సిద్ధంగా ఉన్నట్లు అధికార అధికారులు తెలిపారు. ప్రస్తుతం నిల్వ ఉన్న బియ్యం రానున్న 4 నెలల కాలానికి నెలలకు సరిపోతాయని అంచనా వేస్తున్నారు. రేషన్‌కార్డు దారులకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సన్న బియ్యం తీసుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 91,19,268 రేషన్ కార్డులు ఉన్నారు. 2,82,77,859 మంది లబ్ధిదారులు ఉన్నారు. కొద్దిరోజుల కిందట కొత్త రేషన్ కార్డులు పంపిణీని అంతా సిద్ధం చేశారు. వారికీ సన్న బియ్యం అందనుంది. కోటి 10 లక్షల మంది రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం ఇచ్చేందుకు కసరత్తు చేస్తోంది రేవంత్ సర్కార్.ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి పౌర సరఫరాల శాఖ దాదాపు 53.95 లక్షల టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసింది. కొనుగోలు చేసిన వడ్లను మిల్లర్లకు అందజేశారు. అక్కడ కస్టమ్ మిల్లింగ్ రైస్ చేసి వాటిని గోదాముల్లో నిల్వ చేశారు. గతంలో కంటే ఈసారి కొనుగోలు కేంద్రాలకు సన్న వడ్లు అధికంగా వచ్చాయని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. సన్న, దొడ్డు వడ్లను వేర్వేరుగా నిల్వ చేసిన అధికారులు వాటిని మిల్లింగ్ చేయించారు.

## 61 లక్షల ట్రావెల్ అలవెన్స్




**హైదరబాద్ :** తెలంగాణ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ కు నోటీసులు ఇచ్చేందుకు జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సిద్ధమైంది. యూనివర్సిటీ నుంచి వాహన అద్దెకు తీసుకున్న నిధులపై అడిట్ విభాగం అభ్యంతరం తెలిపిది స్మితా సబర్వాల్ కు నోటీసులు ఇవ్వాలని యూనివర్సిటీ అధికారులు నిర్ణయించారని సమాచారం. సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్‌ను అద్దె కారు వివాదం చుట్టుముట్టింది. ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్శిటికీ తన కారు అద్దె చెల్లింపు బిల్లులు పంపి డ్రా చేసుకున్నారని ఆడిట్‌లో తేలింది. కారుకు అద్దె పేరుతో యూనివర్శిటీ నుంచి రూ.61 లక్షల రూపాయలు బిల్లులు పెట్టి వసూలు చేసుకోవడంపై అభ్యంతరాలు మొదలయ్యాయి. ఇటీవల వర్శిటీలో నిధుల దుర్విని యోగం, అక్రమాలపై ప్రభుత్వం విచారణ జరిపిస్తోంది. ఈ విచారణలో స్మితా సభర్వాల్ కు రూ.61 లక్షలు చెల్లించినట్లు గుర్తించారు అధికారులు.వాహన అద్దె కింద తీసుకున్న రూ.61 లక్షల నిధులను తిరిగి చెల్లించాలని మరో రెండ్రోజుల్లో ఆమెకు అధికారులు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది.2016 నుంచి 2024 వరకు సీఎంవో అదనపు కార్యదర్శిగా పనిచేసిన స్మితా సబర్వాల్ 90 నెలలకు గాను వాహన అద్దె కింద రూ. 61 లక్షలు తీసుకున్నారు. ఈ నిధులపై అభ్యంతం వ్యక్తం చేసిన ఆడిట్ విభాగం...న్యాయ నిపుణుల సూచనల మేరకు ఆమెపై చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు వెల్లడించారు. స్మితా సభర్వాల్ తీసుకున్న కారు టీఎస్ 08 ఈసీ 6345 వాహనం నాన్ టాక్స్ కాదు. ఎల్లో ప్లేట్ వాహనం కూడా కాదు. ఈ వాహనం ప్రైవేటు వ్యక్తిగత వాహనం. పవన్‌కుమార్ పేరిట ఉన్నట్లు ఆడిట్ విచారణలో తేలింది. సీఎంవో ఉన్న సమయంలో స్మితా సభర్వాల్ కార్యాలయం నుంచి ప్రతి నెలా వాహనం అద్దె రశీదులు రావడంతో వర్సిటీ యాజమాన్యం డబ్బులు చెల్లించినట్లు తేల్చింది.ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ పని తీరుపై తీవ్రమైన విమర్శలు వచ్చాయి. ఇటీవల జరిపిన విచారణలో కొన్ని అవకతవకలు జరిగినట్టు తేలాయి. అందులో స్మిత సబర్వాల్ అద్దె కారు వ్యవహారం కూడా ఉంది. స్మితా సభర్వాల్ వాహనం అద్దెపై ఆడిట్ అభ్యంతరం చేయడం నిజమేనని విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ తెలిపారు.ఏజీ ఆడిట్ ఆధారంగా అంతర్గత విచారణ జరిపించామని స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని విశ్వవిద్యాలయం పాలకవర్గం దృష్టికి వచ్చిందన్నారు. సమావేశంలో దీనిపై విస్తృతంగా చర్చించామని తెలిపారు. దీనిపై సమగ్ర నివేదిక ప్రభుత్వానికి సమర్పించనున్నామని వర్సిటీ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం, న్యాయ నిపుణుల సూచనల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని పేర్కొన్నాయి.యూనివర్శిటీ అడిటింగ్ లో స్మితాసబర్వాల్ కు సంబంధించిన ఓ విషయం బయటపడింది. స్మితా సబర్వాల్ నెలకు రూ.63 వేలు వాహన అలెవెన్స్ తీసుకున్నట్లు అడిట్ అధికారులు గుర్తించారు. యూనివర్శిటీ నుంచి వెహికల్ అలవెన్స్ కింద మొత్తం 90 నెలలకు రూ.61 లక్షలు తీసుకోవడంపై ఆడిట్ అధికారుల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయంపై యూనివర్సిటీ బోర్డు మీటింగ్?లో అధికారులు చర్చించారు. స్మితా సబర్వాల్ వర్సిటీ నుంచి తీసుకున్న డబ్బులు తిరిగి రాబట్టాలని బోర్డు మీటింగ్ లో నిర్ణయించినట్లు సమాచారం.ఈ విషయంపై ప్రభుత్వానికి రెండు మూడు రోజుల్లో పూర్తి నివేదిక అందించనున్నారు. అనంతరం స్మితా సబర్వాల్? కు నోటీసులు జారీ చేసి నిధులు తిరిగి రాబట్టాలని వర్సిటీ అధికారులు యోచిస్తోన్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ హయాంలో కీలక పదవుల్లో ఉన్న స్మితా సబర్వాల్ ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలు విషయంలో విచారణ ఎదుర్కొంటున్నారు. తాజాగా యూనివర్శిటీ నిధుల వ్యవహారంలో స్మితా సబర్వాల్ పేరు వినిపిస్తుంది.

## సంపాదకీయం

# ఎవరికీ పట్టని అటవీ సంరక్షణ!

ప్రపంచ అటవీ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 21 న నిర్వహించబడుతుంది. 2012 లో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ప్రకటించినప్పటి నుండి, ప్రపంచ దేశాలు అన్ని రకాల చెట్లు అడవుల ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. 2012, నవంబరు 28న యునెస్కో వారిచే తీర్మానించబడిన ప్రపంచ అటవీ దినోత్సవం, 2013 మార్చి 21న తొలిసారిగా నిర్వహించ బడింది. మానవుల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మరియు పర్యావరణ అభివృద్ధికి అడవులు ఎంతో అవసరమని తెల్పడం ప్రపంచ అటవీ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. ప్రస్తుత, ముందు తరాల వారికి అడవుల ప్రాముఖ్యత, ప్రయోజనాలను తెలియ జేయడం కోసం ఈ దినోత్సవం రోజున వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. మానవాళి మనుగడకు అడవులు సోపానాలు. మన జీవావరణ సంపదలు. ఇవి అనేక జీవరాసులకు ఆవాసాలు. పర్యావరణ సమతుల్యానికి పట్టు కొమ్మలు. నదీనదాలకు వర్షాధారాలు. అడవులు మూలికా ఔషధాలకు నిలయాలు. జీవకోటికి ప్రాణ వాయువును అందించడం లోనూ, భూమి కోతను నివారించి భూసారాన్ని పరిరక్షించడం లోనూ ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అందుకే వృక్షో రక్షిత రక్షితః అన్నారు. వృక్షాలను మనం రక్షిస్తే, అవి మనల్ని రక్షిస్తాయి. అడవులలో పలు రకాలు ఉన్నాయి... రిజర్వు అడవులు: ఇవి ప్రభుత్వం పరిరక్షణలో వుంటాయి. మానవుల, పశువుల సంచారానికి మరియు కలప కొరకు చెట్లను నరకడం ఈ అడవులలో నిషేధం. భారత దేశంలో ఈ అడవులు 40.1 మిలియన్ హెక్టార్లు అనగా 53% వరకు విస్తరించి వున్నాయి. రక్షిత అడవులు: ఇవి ప్రభుత్వం పరిరక్షణలో వున్నప్పటికీ మానవులు, పశువులు సంచారానికి అనుమతి వుంది. అయితే ఈ అడవులకు ఎటువంటి నష్టాన్ని కలుగ చేయకూడదు. భారత దేశంలో ఈ అడవులు 21.5 మిలియన్ హెక్టార్లు అనగా 29% వరకు విస్తరించి వున్నాయి. కేటాయించని అడవులు: ఇవి చెట్లు నరకడానికి, మరియు పశువుల సంచారానికి ఎటువంటి నియమ నిర్బంధాలు లేవు. భారత దేశంలో ఈ అడవులు 13.1 మిలియన్ హెక్టార్లు అనగా 18% మేరకు విస్తరించి వున్నాయి. అడవులు ప్రపంచంలో 4.057 మిలియన్ హెక్టార్ల భూభాగంలో విస్తరించి వున్నాయి. ప్రపంచ అటవీ విస్తీర్ణత లో భారత దేశంలో అటవీ విస్తీర్ణత 1.85% వుంది. అంటే 2% కూడా లేదు. తలసరి అటవీ విస్తీర్ణత 0.05 హెక్టార్లు మాత్రమే వుంది. 2003 ఇండియన్ సెట్ ఫారెస్టు రిపోర్టు ప్రకారం 69.79 మిలియన్ హెక్టార్ల అడవులు భారత దేశ భూభాగంలో విస్తరించి వున్నాయి. ఇది దేశ భౌగోళిక విస్తరణలో 21.23%గా వుంది. ఈ నివేదిక 2013 ప్రకారం అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 34.572 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అడవులు విస్తరించి ఉన్నాయి. రాష్ట్ర భూభాగంలో 22.64% కలిగి వున్నాయి. దేశ అటవీ విస్తీర్ణత ప్రకారం ఆంధ్ర రాష్ట్రం 9వ స్థానాన్ని కలిగి వుంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో 29.242 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అడవులు విస్తరించి ఉండేవి. రాష్ట్ర భూభాగంలో 25.46% మేరకు విస్తరించి ఉండేవి. కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఖమ్మం జిల్లాలోని 327 ముంపు గ్రామాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడం వల్ల రాష్ట్ర అడవుల విస్తీర్ణం 26,903.70 చ.కి.మీ.కు తగ్గింది. ఇది రాష్ట్ర వైశాల్యంలో 23.99 శాతం. దేశ అటవీ విస్తీర్ణతలో 4.22% వరకు విస్తరించి, తెలంగాణ 12వ స్థానాన్ని కలిగి వుంది. ఈ సర్వే ప్రకారం భారత దేశంలో అడవులు ఎక్కువగా వున్న రాష్ట్రలలో మధ్య ప్రదేశ్ మొదటి స్థానాన్ని రెండవ స్థానాన్ని అరుణాచల ప్రదేశ్ మూడవ స్థానాన్ని ఛత్తీస్ గడ్ రాష్ట్రాలు వరుస స్థానాల్లో వున్నాయి. అత్యధిక అడవులు కలిగిన కేంద్ర పాలిత ప్రాంతాల్లో మొదటి స్థానంలో నికోబార్ రెండవ స్థానంలో దాద్రా నగర్ హవేలి వున్నాయి. భారత దేశంలో అత్యధిక శాతం అడవులు కలిగిన రాష్ట్రాలు మిజోరం మొదటి స్థానంలో అరుణాచల ప్రదేశ్ రెండవ స్థానంలో వున్నాయి. దేశంలో అత్య అల్ప శాతం అడవులు కలిగిన రాష్ట్రలు వరుసగా హర్యానా మొదటి స్థానంలో పంజాబ్ రెండో స్థానంలో బీహార్ మూడో స్థానంలో వున్నాయి. అత్యఅల్ప శాతం అడవులు కలిగిన కేంద్ర పాలిత ప్రాంతాలు వరుసగా పుదుచ్చేరి మొదటి స్థానంలో ఢిల్లీ రెండవ స్థానంలో వున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఏటా లక్షా డబ్బై వేల ఎకరాల అడవులు అంతరిస్తున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. చెట్లను నరికివేసి వాటి నుంచి వచ్చే కలపను ఇంధనంగా వాడటం, పశువుల పచ్చిక బయళ్ళుగా మార్చడం, వంట చెరకు, గృహ నిర్మాణాలు, గృహోపకరణాలకు ఉపయో గించడం, పెరుగుతున్న ప్రపంచ జనాభా అవసరాలను తీర్చడానికి జనావాసాలుగా మార్చడం వంటి చర్యలను అటవీ నిర్మూలనకు కారణాలు. అలాగే అడవుల్లో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాలతో విలువైన జాతుల అటవీ సంపదకు నష్టం వాటిల్లుతోంది. భారీ వృక్షాలు, అడవి జంతువులతో పాటు ఆయుర్వేద గుణాలున్న విలువైన మూలికా వృక్షాలు, మొక్కలకు చేటు కలుగుతోంది. సమస్త జీవకోటికి ప్రత్యక్షంగా, పరోక్షంగా అడవులే ఆధారం. అయితే, ప్రస్తుతం అంతరించి పోతున్న అడవులు జీవ వైవిధ్యానికి గొడ్డలి పెట్టుగా మారాయి. ఒకవైపు అక్రమార్కుల చేతిలో పడి అడవులు చిక్కిపోతుంటే, మరోవైపు మానవ తప్పిదాలు అటవీ సంపదకు చేటు చేస్తున్నాయి. వేసవిలో ఏటా అగ్ని ప్రమాదాలకు వృక్ష సంపద ఆహుతవుతోంది. పెరుగుతున్న జనాభా తమ అవ సరాలకు మించి అడవులను నరికివేస్తున్న వైనం. దీంతో ఉష్ణోగ్రతలు పెరిగి జల, వాయు కాలుష్యాలు అధికమై సమస్త జీవరాసుల మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదముంది. అటవీ నిర్మూలన జరిగిన ప్రదేశాల్లో భూమి కోతకు గురవుతుంది. బంజరు భూమిగా రూపాంతరం చెందుతుంది. వైల్డ్ లైఫ్ యాక్ట్ ప్రకారం భూభాగంలో 33 శాతం అడవులు ఉండాలి.

# కళారూపాలు అంతరించిపోతున్నాయా!



సినిమాలు, టి.వి.లు లేని రోజుల్లో వృత్తికళాకారుల ప్రదర్శనల కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. అలిసిపోయిన పల్లె ప్రజలకు జానపదుల ప్రదర్శనలు సేదతీర్చేవి. గ్రామాల్లో జానపద కళాకారులు వివిధ రకాలైన ప్రదర్శనలు ఇచ్చేవారు. ముందు తరాలవి శ్రమైక జీవన విధానం. కష్టజీవులే ఎక్కువ మంది. రోజంతా కాయకష్టం చేసి ఇళ్లకు చేరిన వారి అలసట తీర్చి వారికి సాంత్వన చేకూర్చే కళా రూపాలే జనపదాలు. అలాంటి వాటిలో తోలు బొమ్మలాట ప్రధానమైనది. తోలు బొమ్మలాట ఒక జానపద కళారూపం. తాను స్వయంగా అనుకరించలేని జానపదుడు కావ్యాల్లోనూ, పురాణాల్లోను వర్ణింపబడిన పాత్రల ఆహార్య విశేషాలను స్వయంగా సృష్టించుకున్నాడు. తన భాషతో ఆ మూగ చిత్రాలకు ప్రాణం పోశాడు. రకరకాల విన్యాసాలను వాటి చేత చేయించాడు. తాను స్వయంగా వెనుకనుండి ఈ పాత్రలను కదిలించాడు. కదులుతున్న ఆ జీవంలేని బొమ్మలతో జీవ నిబద్ధమైన ఒక దృశ్యాన్ని ప్రదర్శించడంలోనే జానపదుడి కళాత్మకత దాగి ఉంది. సుసంపన్నమైన హిందూ ఇతిహాసాలను తెర మీదకి తెచ్చిన ఒక గొప్ప ప్రక్రియ తోలు బొమ్మలాట. ఒక సామూహిక సంగీత, నాట్య ప్రదర్శన కళారూపమైన తోలు బొమ్మలాట, జానపదుని మొదటి రంగస్థల ప్రదర్శన కళారూపాన్ని గుర్తించవచ్చు. పూర్వం రాజాస్థానాల లోని పండితులు తమ ప్రభువులను సంతోష పెట్టడానికి బొమ్మలను తయారు చేసి మానవులుగా నటింపచేస్తే సృజనాత్మకంగా ఉంటుందని భావించి తోలు బొమ్మలను తయారుచేసి, తెల్లటి పంచెను తెరగా అమర్చి, దానిపైన దీపం కాంతిలో బొమ్మల నీడలను పడేటట్లు చేసి బొమ్మలాటను ప్రదర్శించేవారు. ఈ విధంగా తోలు బొమ్మలాట పుట్టిందని, ఈ ఆట పండితుల చేత మెరుగులు దిద్దుకున్నదని, చెప్పడానికి అమర కోశం లోని శ్లోకాలను నిదర్శనంగా పేర్కొనవచ్చు. మహా భారతంలో తోలు బొమ్మలాట ప్రస్తావన ఉంది. భగవద్గీతలో సత్త్వ, తమో, రజోగుణాలు మూడు దారాలని, అవి పరమాత్ముని చేత మానవ జీవన గమనంలో లాగబడు తుంటాయని చెప్పబడింది. మానవుడు బొమ్మ అయితే అతనికున్న సూత్రాలు ఈ మూడు గుణాలు. ఆడించేవాడు జగన్నాటక సూత్రధారి అన్న అర్థంలో ఉన్న ఈ భాగం తోలు బొమ్మలాటలకు సంబంధించిన ప్రస్తావన. భారతీయ జానపద ప్రదర్శన కళల్లో అతి ప్రాచీనమైన దృశ్యరూపకానికి చెందినది తోలు బొమ్మలాట. క్రీ.పూ 3 వ శతాబ్దం నాటికే తెలుగు దేశంలో తోలు బొమ్మలాట ప్రచారంలో ఉన్నట్లు తెలుస్తోంది. చరిత్రకారుల ప్రకారం తోలు బొమ్మలు క్రీ.పూ 2500 సం.నకు పూర్వం, పురాతన నాగరికత అయిన హరప్పా, మొహంజోదారో కొన్ని వేల కిలోమీటర్ల వరకూ వ్యాపించినట్లు చెపుతారు. క్రీ.పూ 3 వ శతాబ్దానికి చెందిన అశోకుని శిలాశాసనాల్లో జంబూ ద్వీపానికి బొమ్మలాట ప్రదర్శన రంగంగా ఆపాదించారు. పతంజలి మహాభాష్యంలో తన కాలపు వినోద సాధనాలను వివరిస్తూ మూడు ప్రధానమైన వాహికలను వివరిస్తూ వాటిలో బొమ్మలాట ఒక ప్రధనమైన వాహిక అని వివరించారు. తేరి గాథ అను బౌద్ధ గ్రంథంలో బొమ్మలాటకు సంబంధించిన ప్రస్తావన ఉంది. వాత్సాయనుని కామసూత్రాల్లో బొమ్మలలోని రకాలు, బొమ్మలాటల్లోని తేడాలు చర్చింప బడినాయి. కన్యలను ఆకర్షించడానికి బొమ్మలాటల ప్రదర్శన అవసరమని వాత్సాయనుని వివరణ. నాటకానికి, తరువాత పరోక్షంగా తోలుబొమ్మలాట సినిమాకు మూలమైంది. కదలికలోని ఆనందం కనుక్కున్న మనిషి ఆలోచనలో నుండి పుట్టిందే బొమ్మలాట. స్థిరత్వం నుండి చలనం వైపుకు పయనించడంలో భాగంగా ప్రాచీన మానవుడు బొమ్మలాటను సృష్టించుకున్నాడు. కథ చెప్పడం మొదలైన తరువాత ఆ కథలోని పాత్రలు తెరమీద కనిపిస్తే, నటిస్తే చూడాలన్న జనపదుడి తపనలో నుండి బొమ్మలాట పుట్టింది. బొమ్మలతో ఆడుకోవడం అతి ప్రాచీన కళ. కొయ్య బొమ్మ లాటలు, కట్టెబొమ్మ లాటలు, తొడుగు బొమ్మలాటలు, తళ్ళబొమ్మ లాటలు, బుట్టబొమ్మ లాటలు, తోలుబొమ్మ లాటలు అని బొమ్మలాటలు అనేకము ఉన్నాయి. రంగస్థలంపై పొడవాటి గుంజలపై తెల్లటి వస్త్రాన్ని లేదా పంచెను ముందు భాగంలో గట్టిగా లాగి కడతారు. తెర భూమి నుండి నిలువుగా ఉండకుండా కొంచెం ఏటవాలుగా కడతారు. ఈ విధంగా కట్టడం వల్ల బొమ్మలను ఆడించే టప్పుడు బొమ్మలకు కాళ్ళు అడ్డుతగలకుండా ఉంటుంది. తోలు బొమ్మల ప్రతిబింబాలు సరిగ్గా తెరపైపడడానికి తెరలోపలి నుండి పూర్వం కాగడాలు ఉపయోగించేవారు. విద్యుత్ సౌకర్యం అభివృద్ధి చెందిన తర్వాత ఎక్కువ కాంతిని ఇచ్చే విద్యుత్ బల్బులను వాడుతున్నారు. ప్రదర్శన సంబంధమైన కదలికలకు అనుగుణంగా ప్రధాన గాయకుడు పాడుతూ వుంటే, మిగిలిన వారు వంతలుగా పాడుతారు. వంతల్లో స్త్రీలు ప్రధానంగా ఉంటారు. రాగంతీయడం, ముక్తాయింపు, సంభాషణ ధోరణిలో స్త్రీగొంతు ముఖ్యపాత్ర వహిస్తుంది. స్త్రీ పాత్రలకు స్త్రీలే పాడతారు. తోలు బొమ్మలాటలో సామాజిక స్థితిగతులకు దర్పణంగా నిలిపి, పాత్రల ద్వారా సమాజంలో ఉండే దురాచారాలను, మూఢ నమ్మకాలను ఎండగడతారు. ఇందులో సామెతలు, లోకోక్తులు, పొడుపు కథలు, నీతికథలు మొదలైనవి చోటు చేసుకుంటాయి. అదేవిధంగా అభినయాలకు స్వభావానుగుణంగా తేల్చడానికి వాద్యానికి సంబంధించి హార్మోనియం, తాళాలు, తొక్కుడుబిళ్ల, మద్దెల, డప్పు, గజ్జెలు వంటివి ప్రధాన భూమికను నిర్వహిస్తాయి. తోలు బొమ్మల ప్రదర్శనలో రామాయణం, భారతం లకు సంబంధించిన కథా వస్తువులు ఉంటాయి. లంకా దహనం, సతీసులోచన, యయాతి, అంగద రాయబారం, మైరావణ వధ, విరాట పర్వం, పద్మవ్యూహం, ఉత్తర గోగ్రహణం వంటి కథలతో తోలుబొమ్మలను ప్రదర్శిస్తారు. తోలుబొమ్మలు ఆంధ్ర రాష్ట్రంలో ప్రాచీన ఓడరేవులైన కళింగపట్నం, భీమునిపట్నం, కోరంగి, మచిలీపట్నం, వాడరేవు, కొత్తపట్నాల నుంచి విదేశాలకు భారతీయులతో పాటు వెళ్ళాయి. పర్షియా, టర్కీల మీదుగా గ్రీసు దేశంలో ప్రవేశించిన తోలుబొమ్మలు, గ్రీసులో నూతన రూపం సంతరించుకుని ఉత్తరాఫ్రికా లోని ముస్లిం దేశాలకు, 17వ శతాబ్దంలో ఇటలీకి, అక్కడినుండి ఫ్రాన్స్ లోని వెర్సయిల్స్, పారిస్, పేలేరాయల్ నగరాలకు వ్యాపిం చాయి. తోలు బొమ్మలు కాలానుగుణంగా ఆయాదేశాల్లో భిన్నరూపాలు ధరించినప్పటికీ, భారతదేశం వీటికి మాతృక అని చెపుతారు. తోలుబొమ్మల ఆటలు క్రమేపీ కనుమరుగు కాక తప్పని స్థితి నెలకొంది. తోలు బొమ్మల కళారూపం అంతరించిపోవడానికి గల కారణం నాటకాల ప్రభావం ఉధృతంగా ఉండడం, పద్యనాటకాల ప్రాధాన్యత పెరగడం, నాటకాలలో శాస్త్రీయతకు, సాంకేతిక పరిజ్ఞానానికి ఉన్నతస్థానం లభించడం, సినిమాలు ప్రజలను సమ్మోహితుల ను చేయడం, తెరపై ప్రేక్షకులకు కావలసినవి అందించడం, అదేవిధంగా ఇంట్లోనే జనరంజకం అన్న నేపథ్యంలో విస్తృతంగా ఛానల్స్ వచ్చి ప్రపంచ తీరు తెన్నులను మార్చడం వంటి ఎన్నో కారణాలు తోలుబొమ్మలు లాంటి కళారూపాల మనుగడకు సవాలుగా నిలిచాయి. ఇలాంటి విషమ పరిస్థితుల్లో, మన ప్రాచీన కళారూపాల ఆనవాళ్ళు అని చెప్పడానికి వాటిని బ్రతికించుకోవలసిన అవసరం ఎంతైనా అవసరం.

# తెలుగు తనానికి నిర్వచనం

అచ్చ తెలుగు మాటలతో అందమైన పద్యాలు అల్లగలిగిన ఆధునిక కవుల్లో ఆయనను మించిన వారు లేరంటె అతిశయోక్తి కాదు. కవిగా, పండితుడిగా, తనకు తానే తీర్చిదిద్దుకొన్న ప్రతిభాశాలి ఆయన. భాషాపరంగా ఆయన సంప్రదాయ బద్ధుడైనా భావనా పరంగా ఆధునికులు. అచ్చమైన గాంధేయవాది. తెలుగుదనం మూర్తీభవించిన, తెలుగు భాషానురక్తి కలిగిన జాతీయోద్యమ కవి. ఆయనే అభినవ తిక్కన బిరుదాంకితుడు తుమ్మల సీతారామ మూర్తి. సౌమ్యశీలి, నిరాడంబరుడు, గాంధేయ వాది, తెలుగు రైతుబిడ్డ, ఆధునిక పద్య కవుల్లో అన్నింటా ముందుండి తెలుగు భాషానురక్తి కలిగిన మహాకవి. తుమ్మల సీతారామమూర్తి 1901 డిసెంబర్ 25 న గుంటూరు జిల్లా చెరుకుపల్లి మండలంలోని కావూరు గ్రామంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు చెంచమాంబ, నారయ్య. తాడేపల్లి వెంకటప్పయ్య శాస్త్రి, దువ్వూరి వెంకటరమణ శాస్త్రి వంటి ప్రముఖుల వద్ద విద్యనభ్యసించారు. "మహాత్ముని ఆస్థానకవి" అని కట్టమంచి రామలింగారెడ్డితో పలికించుకున్న తుమ్మల, ఆత్మకథ, మహాత్మ కథ వంటి ఆదర్శ ప్రౌఢ కావ్యాలు, ఆత్మార్పణము, రాష్ట్ర గానము, ఉదయ గానము, పఱిగ పంట, పైర పంట, శబల, సమదర్శి, నా కథలు వంటి సామాజిక కవిత్వాన్ని అందించారు. 1930లో ఆయన ఆంధ్ర విశ్వ విద్యాలయము నుండి ప్రథమ శ్రేణిలో ఉభయ భాషా ప్రవీణ పట్టాను అందుకున్నారు. చదువు పూర్తయ్యాక, తన స్వగ్రామం కావూరు లోని తిలక్ జాతీయ పాఠశాలలో 1924 నుండి 1929 వరకు ఉపాధ్యాయుడిగా పని చేసారు. 1930 నుండి 1957 వరకు గుంటూరు జిల్లా బోర్డులోని దుగ్గిరాల, బాపట్ల, నిడుబ్రోలు, అప్పికట్ల ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేసారు. 1920 - 1930 మధ్య కాలంలో కాంగ్రెసులో చేరి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. 1922లో జైలుశిక్ష అనుభవించారు. 1928లో తుమ్మల 'ఆత్మార్పణము' అనే కావ్యాన్ని రచించారు. 1938 లో 'సోదరా లెమ్ము, నీ హక్కులందు కొమ్ము' అని ఆంధ్ర రాష్ట్ర సిద్ధి కోసం తన 'రాష్ట్ర గానం' ద్వారా తెలుగువారిని వెన్ను తట్టి లేపారు. తెలుగువారి పూర్వవైభవాన్ని ఎలుగెత్తి చాటి ప్రత్యేక రాష్ట్ర సాధనకు ప్రబోధించారు. 1840లో ధర్మజ్యోతి అనే ఒక గాథను,1943లో 'పఱిగి పంట', 1950లో గాంధీజీ ఆత్మకథకు పద్య అనువాదమైన 'ఆత్మకథ'ను రచించారు. 1953లో 'ఉదయగానం' గావించారు. 1955లో 'శబిల' అనే ఖండ కావ్యాల సంపుటిని వెలువ రించారు. తెలుగు సాహిత్య సరస్వతికి శిరోభూషణమైన 'సంక్రాంతి తలపులు' ఈ సంపుటి లోనివే. 1957లో 'గీతాధర్మము' పేరుతో భగవద్గీతకు అనువాదం చేశారు. భర్తృహరి నీతి శతకాన్ని 'తెలుగు నీతి' పేరుతో తెనిగించారు. 'సర్వోదయ' సిద్ధాంతాన్ని విశదీకరిస్తూ 1960లో 'సర్వోదయ గానం' చేశారు. 1963లో తన అభిరు చులు, ఆదర్శాలు, అనుభవాలు వెల్లడి చేస్తూ 'నేను' అనే కా వ్యాన్ని, 1964లో 'పైరపంట', 1967లో ఆదర్శ ప్రాయులైన కొందరు త్యాగ ధనుల గుణగణాలను విశదీకరిస్తూ 'సమదర్శి' రచించారు. తుమ్మల కవిత్వంలో గ్రామీణ జీవిత, ఆంధ్రత్వ, భారతీయత్వ, విశ్వమానవత్వ లక్షణాలుంటాయి. ఆయనది ప్రధానంగా ధర్మ ప్రబోధనాత్మక కవిత్వం. తాను తెలుగు వాడననే అభిమానం ఆయనలో ఎక్కువ. తెలుగు జాతి, తెలుగు భాష, తెలుగు చరిత్ర, తెలుగు సంస్కృతి అంటే పులకించి పోయేవారాయన. కాల్పనిక వాదం, మానవీయత, దేశభక్తి అనే మూడు ప్రధాన అంశాలతో సీతారామ మూర్తి గారు తన రచనలను కొనసాగించారు. అనేక నాటకాలు, హరికథలు కూడా రచించారు. తెలుగు భాషా సాహిత్యాలకు ఆయన చేసిన సేవలను కీర్తిస్తూ, ఘన సన్మానం చేసి 'అభినవ తిక్కన' అనే బిరుదును ఇస్తే, వినయ పూర్వకంగా, తాను తిక్కన అంత ఘనుణ్ణి కాదని, 'తెలుగు భాషకు సేవకుడను' అనే అర్థం వచ్చేలా 'తెనుగు లెంక' అని పేరు పెట్టుకున్న మహాకవి తుమ్మల సీతారామమూర్తి చౌదరి. రైతు జీవితానికి కావ్య గౌరవం కల్పించి, తెలుగు నుడికారానికి ప్రాణం పోసి, తెనుగు దనానికి నిర్వచనంగా నిలిచిన తుమ్మలను కొంగర జగ్గయ్య 'కళా తపస్వి'గా సంభావించారు. ఒకనాడు వెండి తెర నాయకుడైన చిత్తూరు నాగయ్యకు తుమ్మల అభిమాన కవి. 1949 నిడుబ్రోలులో – గజారోహణము, గండ పెండేర ము, కనకాభిషేకము, సువర్ణ కంకణము. 1960లో అఖిల భారత తెలుగు రచయితల మహాసభ సత్కారముబీ 1967లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యత్వ ప్రదానముబీ 1969లో కేంద్ర సాహిత్య అకాడమీ బహు మానముబీ 1969లో ఆంధ్ర విశ్వ విద్యాలయము "కళాప్రపూర్ణ" బిరుదుతో సత్కారముబీ 1984 మద్రాసులో శ్రీ ఎల్. వి. రామయ్య చారిటీస్ జాతీయకవి అవార్డుబీ 1985 లో నాగార్జున విశ్వ విద్యాలయం నాగార్జున విశ్వ విద్యాలయము "డాక్టర్ ఆఫ్ లెటర్స్" (డి.లిట్) బిరుదుతో సత్కారము పొందారు. నాటి యువ కవులను ఉద్దేశించి...వచనము గేయము ఆధారముగా చేసుకొని యువ కవులు వ్యవహారిక భాషలో కవిత్వము వ్రాయుచున్నారు. వీరిలో శ్రీశ్రీ వంటి సిద్ధహస్తులు కొందరున్నారు. భాషా మార్గము ఏద్కెనను రచయిత లోతుగా సాహిత్య కృషి చేసినపుడే పది కాలాల పాటు అది చరిత్రలో నిలుచును. మా తరం వారు చదివినంత గట్టిగా నేటి యువతరం కావ్య పఠనం చేయడం లేదు. పత్రికల నిండా ఏదో రాస్తున్నారు.' అని తుమ్మల వ్యక్త పరిచిన అభిప్రాయం నేటికీ అక్షరాలా వాస్తవమని అనిపించక మానదు. 1990 మార్చి 21 న గుంటూరు జిల్లా బాపట్ల మండలంలోని అప్పికట్ల గ్రామంలో తుమ్మల సీతారామమూర్తి మరణించారు. ఇరవై నాలుగు వేల పద్యాలు వ్రాసినా, ఆయన సాహిత్యం నిరాదరణకు గురవడం శోచనీయం. విద్యార్థులకు పాఠ్యాంశంగా ఆయన రచనలు ఉండక పోవడం తెలుగు సాహిత్యాభిమానులకు బాధాకరం.

# ఊపిరితిత్తులు హరిత వనాలు

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.6 బిలియన్ల గిరిజనులు తమ ఆహారం, ఆవాసం, శక్తి, ఔషధాలు, ఆదాయ వనరులు, జీవన భృతులకు అడ్మిషన్లు మాత ఒడిన జీవితాలను గడుపుతున్నారు. దాదాపు 80 శాతం జీవవైవిధ్య పరిరక్షణ అడవులతోనే సుసాధ్యం అవుతున్నది. అడవులతో మానవాళికి కలప, వంట చెరుకు, పేపర్, ఫర్నీచర్, ఔషధాలు, జిగురు, ఆహారం, పూలు/పండ్లు/కాయలు/మొగ్గలు, శుద్ధ జలం, పశుగ్రాసం, పీచు పదార్థాలు, నూనెలు లాంటి అనేక ఉత్పత్తులు ఉచితంగా, సమృద్ధిగా అందుబాటులో ఉంటున్నాయి. అడవుల పరోక్ష ప్రయోజనాల్లో వానలు కురవడం, భూతాపం అదుపులో ఉండడం, కరువు నివారణ, జీవవైవిధ్యం సంరక్షించబడడం, నేల నాణ్యత పెరగడం, నేల కోత అరికట్టబడడం, వరదలను అదుపు చేయడం, గాలి శుద్ధి చేయబడడం, కార్బన్‌ను తొలగించడం, వాతావరణ సానుకూల మార్పులు జరగడం లాంటి పలు అంశాలు ఉన్నాయి. స్వార్థపూరిత, అనాలోచిత, అజ్ఞాన మానవ ప్రమేయాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తరుగుతోంది. ప్రతి ఏట దాదాపు 13 హెక్టార్ల అడవులు కోతకు గురి అవుతున్నాయి. భూగోళదళంపై దాదాపు 30 శాతం అటవీ విస్తీర్ణం ఉండాలి. పోడు సాగు, కలప స్మగ్లింగ్ లాంటివి కూడా అటవీ విస్తీర్ణం తగ్గడానికి కారణం అవుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. నేటికి దాదాపు సగానికి పైగా అడవులను ప్రపంచం కోల్పోవడంతో నేడు విపరీతమైన ప్రతికూల వాతావరణ మార్పులను చవిచూస్తున్నాం. భూమాత ఊపిరితిత్తులు, కార్బన్ శోషణ కేంద్రాలుగా అమూల్య సేవలను అందిస్తున్న అడవుల పరిరక్షణ ఉద్యమాలకు ఊపిరి పోయడానికి ఐరాస ప్రతి ఏట 21 మార్చిన "అంతర్జాతీయ అడవుల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఫారెస్ట్స్)"ని పాటించారని 2013లో నిర్ణయం తీసుకోవడం జరిగింది.

## విద్యార్థులకు కంప్యూటర్ విద్య చాలా అవసరం



**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్ :** నేడు ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్య చాలా అవసరమనికంప్యూటర్ పై అవగాహన ఉండాలని ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్,సీఎంఓ బాలు యాదవ్ లు అన్నారు. గురువారం మండలం గాదిర్యాల్,నంచర్ల పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్, ఏఎక్స్ఎల్, ఏఐ ల్యాబ్ లు వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రతి విద్యార్థి కంప్యూటర్ ఆధారిత విద్యను ప్రారంభించడం జరుగుతుందని ప్రతి విద్యార్థిసద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.వెనకబడిన విద్యార్థులకు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రాం ఎంతో ఉపయోగపడుతుందని,వెనుకబడిన విద్యార్థులకు కంప్యూటర్ విద్య ఎంతో అవసరం, నేడు కంప్యూటర్ నిత్యజీవితంలో భాగమైందని ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజు నాయక్,గాదిర్యాల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేశ్వర్,నంచర్ల పాఠశాల ప్రధానఉపాధ్యాయుడు భీమ్ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి హాజీ,ఉపాధ్యాయులు రాములు,వెంకటేష్,రాజేశ్వర్ రెడ్డి,ఆనంద్,రేణుకా దేవి,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిధులు కేటాయింపు



### ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి పరిగి ఎమ్మెల్యే కి పాలాభిషేకం

**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్:** తెలంగాణ అసెంబ్లీలో ఈరోజు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులో కె.వి లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించినందుకు మహమ్మదాబాద్ మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి చిత్రపటాలకు మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం. నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రస్తావించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి గారికి మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బాలముకుందాం మాజీ సర్పంచ్ చంపా బాయి మాజీ ఎంపిటిసి వెంకట రాములు, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి తేజ రెడ్డి, మండల ఎస్టీసెల్ ఉపాధ్యక్షులు భాష, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంత గుప్తా, కొత్త నరసింహులు, చోట్టు, భారత్, వెంకటయ్య, మూతిరామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివరహాస్వామి ఆలయ హుండి లెక్కింపు

**అగ్నిధార న్యూస్ కమాన్పూర్ :** మండలకేంద్రంలోని శ్రీలక్ష్మి ఆదివరహాస్వామి ఆలయ హుండిని ఈ నెల 26న ఉ? 10గంటలకు లెక్కించనున్నట్లు ఆలయ ముఖ్య కార్యనిర్వహనాధికారి కాంతరెడ్డి గురువారం ఒకప్రకటణలో తెలి పారు. ఆసక్తి ఉన్న ప్రజలు, భక్తులు, ప్రజాప్రతినిధులు ఈ హుండి లెక్కింపులో హాజరుకావాలని కోరారు.ఎ

## ప్రతి విద్యార్థి పరీక్షల్లో రాణించాలి

### ఎస్ సి సెల్ అధ్యక్షుడు పోతుగంటి అశోక్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాయు విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ రేపు జరగబోయే పరీక్షల గురించి విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని పరీక్షలకు బయలుదేరే ముందు ఇంటి వద్ద హాల్ టికెట్,పెన్నులు, ప్యాడ్లు,జామెంట్రీలు మరియు పరీక్షలకు కావలసిన వస్తువులన్నీ సరిచూసుకొని పరీక్షా సమయానికి అర్ధగంట ముందుగా పరీక్షా కేంద్రాలకు వెళ్ళవలెను,పరీక్షలు రాసే సమయంలో కోశ్చిన్ పేపర్ ను ఒకటికి రెండుసార్లు ప్రశాంతంగా చదివి ఒత్తిళ్లకు లోను కాకుండా సరియైన సమాధానములు వ్రాసి ఉత్తమ ఫలితాలను సాధించాలని తెలియజేశారు,అదేవిధంగా పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను కోరారు.

# భగవద్గీత విజయోత్సవ ఆహ్వానం

### - మంథని కి రండి భగవద్గీత చదవండి
### - 5000 మందితో గీతా పారాయణం

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని శివకిరణ్ గార్డెన్స్ లో ఈనెల 23న ఆదివారం గీత పారాయణంలో మంథని నియోజకవర్గ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సనాతన ధర్మ ప్రచార సమితి వ్యవస్థాపకులు మంతెన శ్రీనివాస్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథనిలో 665 రోజులుగా నిత్య గీతా పారాయణం జరుగుతుండడం గొప్ప విశేషమని అన్నారు. అన్ని సామాజిక వర్గాల పిల్లలు గీత యజ్ఞం జరగడం అరుదైన విషయమని అన్నారు. ఈ భగవద్గీత విజయోత్సవ పండుగకు శ్రీ వ్యాస ఆశ్రమ గురు పరంపర చెందిన పూజ్య శ్రీహరి మౌన స్వామి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, అసంగానంద స్వామి, పరబ్రహ్మ నందగిరి స్వామి, సత్యానందగిరి స్వామి, వేణుమాధవ్ గురూజీ, ముక్తానంద స్వామి, దయానంద స్వామి హాజరవుతున్నారని తెలిపారు. వారి ప్రవచనాలు విని తరించాలని సూచించారు. తెలంగాణలోని 70 ప్రాంతాల నుంచి గీతా పారాయణ యజ్ఞానికి అతిథులు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దద్దిల్ల శ్రీధర్ బాబు హాజరవుతున్నారని అన్నారు. ఉత్సవ సమితి అధ్యక్షునిగా ఒడ్నాల శ్రీనివాస్ ను ఎన్నుకున్నామని తెలిపారు. విశ్వవ్యాప్తంగా ఎక్కడ జరగని ఈ కార్యక్రమం మంథనిలో ఘనంగా జరుపుకోవడం గర్వకారణం అని అన్నారు. ఈనెల 23న ఉదయం 8:30 కు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయము నుండి ఊరేగింపు బయలుదేరుతుందని అన్నారు. ఈ విజయోత్సవంలో గీతా పారాయణం భక్తులంతా పాల్గొని మోక్ష ప్రాప్తి పొందాలని పిలుపునిచ్చారు. మంథని మాజీ సర్పంచ్, గీత ఉత్సవ సమితి అధ్యక్షులు ఒడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ..వేదాలకు నిలయమైన మంథనిలో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని అన్నారు. మంథనిలో శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సీతారామ సేవా సదన్ వ్యవస్థాపకులు గట్టు నారాయణ గురూజీ, చిలప్ప గారి రాజన్న దంపతులు హాజరవుతున్నారని తెలిపారు. భగవద్గీత విజయోత్సవ కార్యక్రమానికి మంథని నియోజకవర్గం నుంచి 70 గ్రామాల ప్రజలు తరలివస్తున్నారని అన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ యాజమాన్యం కూడా ఈ కార్యక్రమాన్ని తిలకించి నమోదు చేయడానికి వస్తున్నారని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ప్రజలు అందరికీ భోజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచార సమితి రాష్ట్ర కార్యదర్శి రాజమౌళి గౌడ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్న ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు శివకిరణ్ గార్డెన్ ను ఉచితంగా ఇస్తున్న సిఎల్ రాజం దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం చేయాలని ప్రోత్సహించిన సీతారామ సేవా సగం వ్యవస్థాపకులు గట్టు నారాయణ గురూజీకి,పార్వతి టీచర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి మంత్రపురి యశస్సును జాతీయస్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మంథని మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ సభ్యులు కృష్ణమూర్తి మాడిశెట్టి సత్యనారాయణ, కొండ మేన అశోక్ కుమార్, సనాతన ధర్మ ప్రచార సమితి ప్రచారక్ బండారి సురేష్, పుప్పాల విక్రమసింహ, మంతెన శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్ గుప్తా, ఒడ్నాల శ్రీనివాస్ మేడగొని రాజమౌళి గౌడ్ పాల్గొన్నారు.




# జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలి

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)" :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఐసీసీ సమావేశమందిరం లో నిర్వహించిన రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ,వివిధ శాఖల అధికారులతో కలసి పాల్గొని రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ ధరించేవిధంగా చర్యలు చేపట్టాలని ఆర్ టి ఓ ,పోలీస్ అధికారులను ఆదేశించారు . ఆకస్మికవాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు . ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలను గుర్తించాలన్నారు. కొత్త బ్లాక్ స్పాట్లను గుర్తించి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు ఈ బ్లాక్ స్పాట్ల జాబితాను అందించాలని అన్నారు. నేషనల్ హైవేల కిరువేపులా చెత్త వేసేవారిపై చర్యలుతీసుకోవాలని అన్నారు . హైవేల పక్కన ఉన్న మద్యం దుకాణాలు, ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ఎక్సైజ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ఆర్ అండ్ బీ శాఖ నుండి అసిస్టెంట్ ఇంజినీర్ ( ఏఈ ), పోలీసు శాఖ నుండి ఒక అధికారి కలసి ఒక సమన్వయ బృందంగా పనిచేయాలన్నారు. ప్రధాన జాతీయ రహదారి జిల్లాలో ఉన్నందున నిర్మాణంలో ఏవైనా లోపాలు ఉన్న సరిచేయాలని, ప్రమాదాల ప్రాంతాలలో వెంటనే అందుబాటులో ఉండేలా అంబులెన్సులు, పెట్రోలింగ్ వాహనాలు, జేసీబీ, క్రేన్లు ఉండాలని సూచించారు. స్పీడ్ గన్ తనిఖీలు క్రమం తప్పకుండా రొటీన్ పద్ధతిలో కాకుండా ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలని అన్నారు. ముఖ్యంగా ప్రమాదాలకు ఆస్కారం ఉన్న మూలమలు పులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, నిర్మాణ లోపాలను పరిష్కరించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ప్రమాద ప్రాంతాలలో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులు వాహనాల లోడ్ ఫిట్నెస్ను పర్యవేక్షించాలని సూచించారు. ఆర్టీసీ డ్రైవర్లు, ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లు రోడ్డు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.పోలీస్, ఆర్ %డ% బీ, రోడ్ ట్రాన్స్పోర్ట్, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల వంటి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్పీ పరితోష్ పంకజ్ , అదనపుకల్లెక్టర్ మాధురి , అదనపు ఎస్పీ సంజీవరావు , జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి , జిల్లా రవాణా అధికారిని అనిత, ఆర్డీఓలు , ఆర్ %డ%బి అధికారులు , పోలీస్, రవాణా, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల సంస్థ, ఆర్టీసీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ,మునిసిపల్ అధికారులు , తదితరులు,పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామి ఆలయానికి 1,10,116 విరాళం అందజేత




### సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** హైదారాబాద్ లో నీ వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు నివాసంలో గనగట్టు తండా గ్రామ పంచాయతీ ప్రజలు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో విగ్రహం ప్రతిష్ట చేయబోతున్నా సందర్భంగా విగ్రహం ప్రతిష్ట కోసం జుపల్లి భాస్కర్ రావు 110116/- ఒక లక్ష పది వేల నూట పదహారు రూపాయలు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి విరాళం అందించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ కోసం నా వంతు సహాయం చేస్తాను అని మాట ఇవ్వడం జరిగిందిఈకార్యక్రమం లో మన గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న ఏఐటియుసి.



### ఏఐటియుసి కృషి వల్ల యాజమాన్యం టెండర్ లను పిలిచింది.

### సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ వెల్లడి.

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** సింగరేణి లో కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేస్తుందని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ పేర్కొన్నారు. గురువారం సింగరేణి సెక్టార్ టూ లోని సి జోన్ లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను కలిసి అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్న సి జోన్ మరియు డి జోన్ కార్మికులను యాజమాన్యం టెండర్ కాలపరిమితి ముగిసిందని ఇరవై రోజుల పాటు పని లోకి తీసుకోకుండా పక్కకు పెడితే ఏఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ సివిల్ అధికారులతో మాట్లాడి విధుల్లోకి తీసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం సి జోన్ మరియు డి జోన్ లకు టెండర్ లను పిలిచిందని, ఇది ఏఐటియుసి కృషి అని కార్మిక వర్గం గుర్తించాలని ఆయన అన్నారు. కొంతమంది వ్యక్తులు ఏ యూనియన్ తో సంబంధం లేకుండా, కార్మికుల దగ్గరకు రాకుండా, అధికారుల తో మాట్లాడకుండా కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర నాయకుల పేరుతో, సోషల్ మీడియా పేరుతో మేమే సాధించామని గొప్పలు చెప్పుకొంటున్న వారి ప్రచారాన్ని కాంట్రాక్టు కార్మికులు నమ్మి మోసపోవద్దని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు కోట వెంకన్న, చెంద్రయ్య, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సాగు అవుతున్న వరి పంటను కాపాడుకునే విధంగా చర్యలు చేపట్టాలి.

**వ్యవసాయ అధికారులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లాలో ప్రస్తుతం సాగు అవుతున్న వరి పంటను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో కొన్ని చోట్ల భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్ల కింద వేసిన వరి పంటలు ఎండిపోయే ప్రమాదం నెలకొన్నదని మండల, క్లస్టర్ వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటలు ఎండిపోకుండా కాపాడుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకవేళ విద్యుత్ సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సమస్యను పరిష్కరించి పంటను కాపాడుకునే ప్రయత్నం చేద్దామని సూచించారు. త్వరలో పంట కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని అందువల్ల వెంటనే దొడ్డు రకం, సన్న రకం ధాన్యాన్ని ఏ విధంగా గుర్తించాలి, కొనుగోలు కేంద్రాల నిర్వహణ ఏ విధంగా ఉండాలి అనే విషయాల పై వ్యవసాయ విస్తీర్ణాధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ విస్తీర్ణాధికారులు శిక్షణ పొందిన అనంతరం వారు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పామాయిల్ సాగు పట్ల రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలి సరైన సాగునీరు లేక బోర్ల కింద వరి పంట సాగు చేస్తున్న రైతులు ఇబ్బంది పడుతున్నారని అలాంటి వారు పామాయిల్ సాగు చేస్తే ఎంతో లాభదాయకంగా ఉంటుందని తెలియజేశారు. రైతులకు ఇదేవిషయాన్ని అవగాహన కల్పించి పామాయిల్ సాగుకు ప్రోత్సహించాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. పంట సాగు మొదలు నాలుగు సంవత్సరాల వరకు రైతులకు ప్రభుత్వం ద్వారా సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని, అంతర పంట చేసుకునే అవకాశం తో పాటు పంటను కంపెనీ వారే కొనుగోలు చేస్తారని తెలిపారు. నాలుగు సంవత్సరాలు చూసుకుంటే 35 సంవత్సరాల పాటు లాభాలను ఆర్జించవచ్చని తెలిపారు. జిల్లాలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సైతం నిర్మాణంలో ఉందనే విషయాన్ని రైతులకు తెలియజేయాలని సూచించారు. ప్రతి మంగళవారం రైతు వేదికల్లో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటూ రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. రైతులను ఇప్పటికే సాగు చేస్తున్న పామాయిల్ తోటలకు తీసుకువెళ్ళి చూపించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, ఏ.డి. లు మహిత, చంద్రశేఖర్, దామోదర్, ఉద్యానవనం, వ్యవసాయ శాఖ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చావా సినిమా ఉచిత ప్రదర్శన ఏర్పాటు చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** హిందూ హృదయ సామ్రాట్ మరాఠా పోరాటయోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు చత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కించిన దేశభక్తి మూవీ చావా సినిమాను బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ ఈరోజు జిల్లా కేంద్రంలోని శ్రీనివాస థియేటర్ లో ఉదయం ప్రదర్శనను సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు జాతీయ భావాలు గల యువకులకు ఉచితంగా సినిమా ప్రదర్శనను ఏర్పాటు చేయించి విద్యార్థులతో పాటు సినిమాను వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం తరువాత అత్యధిక కాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు చత్రపతి శివాజీ మహారాణ ప్రతాప్ శంబాజీ మహారాజ్ లాంటి పోరాటయోధుల చరిత్రలను వక్రీకరించి ముస్లింలు మొగలుల పాలనను చరిత్ర పాఠాలలో చేర్పించి హైందవ పోరాటయోధుల చరిత్రను మరుగున పడేయడం జరిగిందని చత్రపతి శివాజీ మహారాజ్ తనయుడు శంబాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన చిత్రం నేటి యువతీ యువకులలో జాతీయ భావం పెంపొందించే విధంగా అద్భుతంగా సినిమా తీయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం చావా మూవీని అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు ఉచిత ప్రదర్శన ఏర్పాటు చేయించి తద్వారా దేశభక్తి భావాన్ని పెంపొందించే విధంగా ఆలోచించాలని డిమాండ్ చేశారు. సినిమా వీక్షించిన వారిలో ఓబీసీ మోర్చా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం మహిళా మోర్చా రాష్ట్ర సహకోశాధికారి జ్యోతి రమణ ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, యువమోర్చా అధ్యక్షుడు ఎద్దుల రాజు మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ నవీన్ చారి ఉండే కోటి అంజి ఎల్ల స్వామి దుప్పల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## జ్ఞాపకార్థ కూటమికి హాజరైన సమతా సైనికులు

**ఆర్థిక సహాయంగా 25 కిలోల బియ్యం అందజేత**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం కార్పొరేషన్ మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా ఫౌండేషన్ సభ్యుడు దొడ్డే శ్రీనివాస వర్మ తండ్రి దొడ్డే రాజయ్య(70) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి జ్ఞాపకార్థ(9వ రోజు) కూటమిని ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమ సభ్యులతో కలిసి హాజరైనారు .ఈ సందర్భంగా మృతుడు రాజయ్య చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు. తక్షణ సాయంగా 25 కిలోల బియ్యం అందించారు సమతా సైనిక్ దళ్, సమతా ఫౌండేషన్ ల ద్వారా అండగా ఉంటామని భరోసా నింపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దుర్గం ప్రమీల,.జిమ్మిడి అశోక్ చీమల ఆనంద్. చందనగిరి శివ ప్రసాద్. ఆత్రం హరీష్, రాకం శ్రీనివాస్ , పుట్ట సుధాకర్ , దొడ్డే శ్రీనివాస్ వర్మ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసం ప్రతి ఒక్క నిరుద్యోగి సద్వినియోగం చేసుకోవాలి

**యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుమట్ట భరత్ గౌడ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** రాజీవ్ యువ వికాసం పేరుతో 6000 కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్ర మార్క కి వెల్దండ మండల యువజన కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్ ,గత పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పార్టీ పాలన లో ఎలాంటి ఉద్యగలు లేక తీవ్ర అన్యాయానికి గురి అయిన నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తూనే మరొకవైపు ఉపాధి అవకాశాల్ని పెంపొందించడం కోసం నిరుద్యోగులకు సబ్సిడీతో లోన్ అందించడం గొప్ప అవకాశం అని మట్ట భరత్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సహకరించిన క్యాబినెట్ మంత్రులకు ఎమ్మెల్యేలకు బీసీ కమిషన్ చైర్మన్ మరియు ఎస్సీ కమిషన్ చైర్మన్ లకు యువజన కాంగ్రెస్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా వెల్దండ మండల పరిధిలో ఉన్న యువత ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి అని ఈ రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగులకు ఒక గొప్ప వరం అని మట్ట భరత్ గౌడ్ అన్నారు.

## మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్న వైన్ షాప్ లు




- కష్టమర్లతో దురుసుగా ప్రవర్తిస్తున్న వైన్ షాప్ నిర్వాహకులు
- మేము ఇచ్చిన కంపెనీ మందు మాత్రమే తాగాలి
- బెల్ట్ షాపులకే పరిమితమైన ఐబి బ్రాండ్ మందు
- అంతా మా ఇష్టమంటున్న నిర్వాహకులు

**అగ్నిధార న్యూస్ మంథని :** ముత్తారం మండలంలోని రెండు వైన్ షాపు యజమానులు సిండికేట్ గా మారారు. రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడంలో మద్యం అమ్మకాలు ముఖ్య భూమిక పోషిస్తుంది. గ్రామాలలో బెల్ట్ షాప్ ల వ్యాపారులకు వైన్ షాప్ యజమానులు అధిక మొత్తంలో మద్యం అమ్మకాలు జోరుగా జరపగా రాత్రి సమయంలో గ్రామాలలోని బెల్ట్ షాపుల వద్ద పట్టుచాలకుండ కస్టమర్లు విచ్చల విడిగా మద్యం సేవిస్తున్న సంబందిత శాఖ అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఎడ ముఖం పెడ చెవిన పెడుతున్నారు. దీన్ని అదునుగా చేసుకున్న వైన్ షాప్ యజమానులు అధికార పార్టీ అండదండలతో షాపు వద్దకు వచ్చిన కస్టమర్లపై దురుసుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఒక వ్యక్తి ముత్తారంలోని ఓం శ్రీ సాయిరాం వైన్ షాపు వద్దకు వెళ్లి ఐబి క్వార్టర్ అడగగా అది లేదు వేరే బ్రాండ్ ఉంది తాగితే తాగు లేకపోతే లేదు,ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ వంకర సమాధానం ఇచ్చాడు అని సదరు వ్యక్తి తెలిపారు. ఈ నిర్వహణ కాస్త సోషల్ మీడియాలో చర్చనీయంగా మారింది. దీనిపై చర్య తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు బ్రాండ్ షాప్ యజమానులకు వత్తాసు పలుకుతున్నారు. దీంతో ప్రజలు సంబంధిత అధికారులకు ముడుపులు మూడుతున్నాయని చర్చించుకుంటున్నారు.

## అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్లో నిధులు పెంచాలి




**సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 3,04,965 కోట్ల బడ్జెట్ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన మేనిఫెస్టో అమలుకు ప్రస్తుత ప్రతిపాదనలకు ఎలాంటి పొంతనలేదని 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం మహిళలకు 2500 ఇస్తామన్న పథకానికి నిధులు సరిపడ కేటాయించలేదని కేవలం 4000 కోట్లు మాత్రమే ప్రతిపాదించారని అన్నారు. అదేవిధంగా 30 లక్షల కుటుంబాలకు ఇల్లు లేని వారు ఉంటే నాలుగు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రతిపాదన పెట్టారని అసంఘటిత రంగ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికుల్లో పెద్ద ఎత్తున మహిళలు ఉన్నారని అదేవిధంగా ఇండ్లు లేని పేదలు కూడా ఈ దేశానికి సంపద సృష్టించే అసంఘటిత రంగంలో పనిచేసే వాళ్లే ఎక్కువ ఉన్నారని అందుకని ఈ బడ్జెట్ కార్మికుల వ్యతిరేక బడ్జెట్ తప్ప కార్మికుల కోసం అదేవిధంగా సంఘటితరంగం, ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు వేతనాలు పెంపునకు గాని ప్రతిపాదనలు లేవని అన్నారు. అంతేకాకుండా వ్యవసాయ కూలీలకు 12000 ఇస్తామని చెప్పి 40 లక్షల మంది వ్యవసాయ కార్మికులు రాష్ట్రంలో ఉంటే కేవలం 5 లక్షల మందికి మాత్రమే పరిమితం చేయడంతో వ్యవసాయ కూలీలకు అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. అంతే కాకుండా విద్యారంగానికి గతం కంటే 0.2% నిధులు మాత్రమే పెంచారని విద్యారంగమంతా ప్రైవేటు పరం అయిందని ప్రభుత్వ రంగంలోనే విద్యా వ్యవస్థ ఉండాలని వేల రూపాయలు ఫీజుల దోపిడీ నీ అరికట్టాలంటే బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని అంతేకాకుండా రేషన్ కార్డుల ద్వారా పేదలకు 14 రకాల సరుకులను ఇచ్చేందుకు కేటాయింపులు ఉండాలని మొత్తం సంక్షేమ సంఘం లో 6 గ్యారెంటీలకు ఈ ఏడాది కూడా అమలు అయ్యే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు బడ్జెట్ను సవరించి నిధులు కేటాయించాలని అందుకే రేపు ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించబోతున్నామని దీనికి హమాలీలు నిర్మాణ కార్మికులు అసంఘటిత రంగ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై గోదాం హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాలయ్య ,గ్రానైట్ హమాలి యూనియన్ అధ్యక్షులు ఆంజనేయులు, నాయకులు మల్లయ్య ,యాదయ్య, సిఐటియు నాయకురాలు గున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడే పదవ తరగతి పరీక్షలు



**అన్ని సదుపాయాలతో సర్వం సిద్ధం**

**వనపర్తి జిల్లాలో 36 పరీక్ష కేంద్రాలు**

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** నేటి నుంచి 2025 విద్యా సంవత్సరపు పదవ తరగతి పరీక్షలుప్రారంభమవుతున్నాయి వనపర్తి జిల్లాలో 36 పరీక్ష కేంద్రాల లో పరీక్షలకు సర్వం సిద్ధం, పరీక్ష రాసే విద్యార్థుల సంఖ్య 6853, పరీక్ష నిర్వాహణ కోసం 36 మంది చీఫ్ సూపర్ ఇంటింట్లు, 36 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 400 పైగా ఇంజ్యులేటర్లను నియమించడం జరిగిందని. అన్ని పరీక్ష కేంద్రాల్లో ట్యూబ్లైట్లు, ఫ్యాన్లు టాయిలెట్లు బెంచీలను, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది పరిసరాలు అన్నిటిని పరిశుభ్రంగా ఉంచడం జరిగింది, పరీక్షా సమయం ఉదయం 9:30 నుంచి 12:30 వరకు కావున ఆ సమయంలో పరీక్ష జరిగే పట్టణాల్లో గ్రామాల్లో జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీటీవీ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా అడిషనల్ కలెక్టర్ఆర్డీవో ఈ పరీక్షలను పర్యవేక్షించడం జరుగుతుందని వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి పట్టణం తొమ్మిదో వార్డ్ మాజీ కౌన్సిలర్ భాషా నాయక్ తల్లి ఆంగోత్ లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందిందివిషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులుతూడి మేఘా రెడ్డిగురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుప్రతి వ్యక్తి జీవితంలో మాతృవియోగం తీరని లోటనీ ఆ తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మందమర్రి ఉపాధ్యాయుడికి జాతీయ స్వదేశీ భూషణ్ అవార్డు



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 20 :** మంచిర్యాల జిల్లాబీ మందమర్రి సింగరేణి ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న జామి ప్రసాదరావు,హిందీ బోధన ఉపాధ్యాయులుగా.. సేవలు అందిస్తూనే హిందీలో రచించబడిన వందలాది రచనలకు గుర్తింపుగా, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ లకావత్ సిల్మా నాయక్ ఉపాధ్యాయ వృత్తితో పాటు,సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రధాన సలహాదారుగా వ్యవహరిస్తూ.. పర్యావరణ పరిరక్షణ జల సంరక్షణ,సహజ వనరుల సంరక్షణ, ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటున్న ఆయన, చేస్తున్న కృషిని గుర్తించి,సమాజ సేవలకు గుర్తింపుగా స్వదేశీ భూషణ్ అవార్డు 2025 కు, ఎంపిక కావడం హర్షణీయం. ఈ సందర్భంగా వారికి ఉత్తరప్రదేశ్ లోని పవిత్ర భూక్షేత్ర ప్రాంతం అయోధ్యలో..ఏప్రిల్ ఒకటి నుండి 5వ తారీఖు వరకు జరిగే అంతర్జాతీయ సదస్సులో..ఈ స్వదేశీ భూషణ్ 2025 అంతర్జాతీయ అవార్డును తెలంగాణ రాష్ట్రానికి చెందిన జామి ప్రసాదరావు కు, డాక్టర్ లకావత్ సిల్మా నాయక్ కు,డాక్టర్ టి సురేందర్ కు అందజేయనున్నట్లు, స్వదేశీ సంస్థాన్ ఇండియా వ్యవస్థాపకులు ఎస్ బి. సాగర్ ప్రజాపతి ఒక ప్రకటనలో.. తెలియజేశారు.

# ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో..ఆర్థిక సహాయం



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 20:** మందమర్రి పట్టణంలో ఎమ్మెల్యే కాలనీ ప్రాంతానికి చెందిన, అల్లాకొండ కుమార్ అనారోగ్యంతో మరణించాడు.దింతో వారి కుటుంబం పరిస్థితులు దయానీయకంగా మారాయి.కుమార్ కు భార్య,కళ ఇద్దరు పిల్లలు,తల్లిదండ్రులు ఉన్నారు.కుమార్ మరణించడంతో,వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉందని తెలుసుకొని,ఆ కుటుంబానికి ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో.. 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు కాంపాటి మురళి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు కూడా, మానవత్వంతో ఇలాంటి వారికి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయగలరని, వారు కోరారు.ఇప్పటివరకు దాతల సహకారంతో ఎంతోమంది నిరుపేదలకు విద్యార్థులకు అనారోగ్యంతో బాధపడే వారికి ఎండాకాలంలో చలివేంద్రం, అన్నదాన కార్యక్రమాలు చేయడం జరిగింది. ఆదరించు సేవా సమితి కి సహకరించిన ప్రతి ఒక్కరికి మేము ఋణపడి ఉంటామని, వారికి సకల ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో.. వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటి మురళి, వరద రాబర్ట్, శ్రీపతి రమేష్,జోసెఫ్, పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతి

**తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్.**



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** గోదావరిఖని స్థానిక శ్రీరామ విద్యానికేతన్ గణిత ఉపాధ్యాయలు బాలసాని సత్యం గౌడ్ గురువారం ఉదయం ఆకస్మితంగా గుండెపోటుతో రావడంతో స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించిన ఉపాధ్యాయులు. ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు తరలించే ప్రయత్నంలో మార్గం మధ్యలో తుది శ్వాస విడిచారు. సత్యం మరణం విద్యార్థులను, ఉపాధ్యాయులను కలవరపరిచింది. విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఎల్లవేళలా టి పి టి ఎఫ్ అండగా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ మూర్తి,సాహిత్ కుమార్,శ్రీనివాస్, సదానందం,కుమార్,శ్రీనివాస్, ప్రైవేటు పాఠశాలల సంఘం ట్రస్మా నాయకులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పోషకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# బండలాగుడు పోటీలు ప్రారంభం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ప్రతి సంవత్సరం గ్రామంలో బండ లాగుడు పోటీలు నిర్వహించడ%శీ% జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి పాల్గొని గ్రామ ప్రజలతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్,శ్రీశైలం,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పారదర్శకమైన ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యం

**అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు**

**మహాలక్ష్మి పథకంతో 1కోటి 59లక్షల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము**

**జిల్లాలో 60,545 మంది రైతులకు రూ. 480కోట్ల 91లక్షల రుణమాఫీ**

**ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు**

**జాతీయ పతాకాన్ని ఎగరవేసిన కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**హాజరైన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి, ఎస్పీ. గిరిధర్ రావు**

**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా :** పారదర్శకమైన ప్రజాపాలనను అందించి,వారి ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని..జిల్లాలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడం జరుగుతుందని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు.ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేసి,జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు .వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభి వృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై ఉపన్యసించారు.అనంతరం స్వాతంత్ర సమరయోధురాలు సీతమ్మను శాలువాతో సత్కరించారు.వేదికపై జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల, స్థానిక శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లాలోని 2646 మహిళా సంఘాలకు, బ్యాంకు లింకేజీ రుణాల రూ. 246 కోట్ల చెక్కును కలెక్టర్ అందజేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్మిలను చేయాలనే ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమం “మహాలక్ష్మి పథకం” అని,ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా ఆర్‌టిసి పల్లెవెలుగు మరియు ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళలు మరియు ట్రాన్స్ జెండర్లకు 9 డిశంబర్,2023 నుండి ఏదైనా ప్రభుత్వ గుర్తింపుకార్డు చూపి ఉచితంగా ప్రయాణం చేసే వీలు కల్పించడం జరిగిందన్నారు.వనపర్తి జిల్లాలో మహాలక్ష్మి పథకం ప్రారంభించిన నాటి నుండి ఇప్పటి వరకు దాదాపు 1 కోటి 59 లక్షల మంది మహిళలు ప్రయాణించి 64 కోట్ల 79 లక్షల రూపాయల లబ్దిపొందడం జరిగిందని,500 రూపాయలకే వంటగ్యాస్ పథకం కింద వనపర్తి జిల్లాలో 82,933 మందికి లబ్ధి చేకూరుతోందన్నారు.బి

**రాజీవ్ ఆరోగ్యశ్రీతో మెరుగైన వైద్య సేవలు**

పేదలకు మెరుగైన వైద్యసేవ,సదుపాయాల కల్పన అందించడానికి ప్రభుత్వం ఖచ్చితమైన ఆలోచనతో ఉందని,గతంలో ప్రారంభించిన “రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని” ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా పెరిగిన వైద్య ఖర్చులు, మరియు వైద్య సేవలను మరింత పెంచి పదిలక్షల రూపాయల వరకు ఉచితవైద్యం పొందేలా పథకాన్ని ప్రారంభించామని చెప్పారు.ఇది పేద, మధ్య తరగతి ప్రజలకు గొప్ప సహాయం కల్పిస్తుందని,ఈ పథకం వల్ల వనపర్తి జిల్లాలో 8,313 మంది ఉచిత వైద్య చికిత్సలు అందించడం వలన 19 కోట్ల 40 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు.

**60,545 మంది రైతులకు రుణ మాఫీ**

రూ.2 లక్షల లోపు ఋణం తీసుకున్న రైతులకు ఏకకాలంలో పంట ఋణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు.ఇప్పటివరకు వనపర్తి జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్తం 60,545 మంది రైతులకు 480 కోట్ల 91 లక్షలు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రైతులకు భీమా కల్పించాలనే ఉద్దేశముతో 18 నుండి 59 సంవత్సరాల వయసు కల్గిన రైతులు మరణిస్తే వారి వారసులకు రైతు భీమా పథకం క్రింద ఐదు లక్షల రూపాయలు అందచేయడం జరుగుతుందన్నారు.వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 268మంది రైతులకు, 13కోట్ల 40లక్షల రూపాయలు వారి నామిని ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు.అదేవిధంగా, రైతు భరోసా పథకం క్రింద ప్రతి రైతుకు సంవత్సరానికి ఒక ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తుందని, వనపర్తి జిల్లాలోని 15 మండలాలలో వ్యవసాయ యోగ్యం లేని భూములను గుర్తించడానికి గత 10 రోజుల నుండి ప్రతి గ్రామములో సర్వే నిర్వహించి 4345 ఎకరాల వ్యవసాయ యోగ్యం లేని భూములను గుర్తించడం ద్వారా ప్రభుత్వానికి సంవత్సరానికి 5 కోట్ల 21 లక్షల రూపాయలు ఆర్థికభారం తగ్గించడం జరిగిందన్నారు.అదే విధంగా ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి ఈ జాబితాను గ్రామ సభలో పెట్టడం జరిగిందన్నారు.సన్నరకం వరికి మద్దతు ధరతో పాటు క్యింటాలకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇప్పటివరకు వనపర్తి జిల్లాలో 21 వేల 690 మంది రైతులకు 27 కోట్ల 22 లక్షల రూపాయలు బోనస్ చెల్లించడం జరిగిందని తెలిపారు.

**వనపర్తిలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు**

ఇందిరమ్మ ఇళ్ళు పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించడం జరుగుతుందని,అర్హులైన నిరుపేదలకు స్వంత స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు 5 లక్షల రూపాయలు మరియు ఎస్సి, ఎస్టీలకు 6 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు.వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 42 వేల ఇండ్లు సర్వే చేయడం జరిగిందని తెలిపారు.

**200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్**

గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోందని,వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకూ 80,142 మందికి జీరో బిల్లులు జారీచేయడం జరిగిందన్నారు.ఈ పథకం కింద ఇప్పటివరకూ ప్రభుత్వం 14 కోట్ల 11 లక్షల 92 వేల రూపాయల సబ్సిడీని అందచేయడం జరిగిందన్నారు.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో 12 వేలు**

భూమి లేని వ్యవసాయ కుటుంబానికి “ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకము” ద్వారా సంవత్సరానికి 12 వేల రూపాయలు అంధించడం జరుగుతుందన్నారు.వనపర్తి జిల్లాలో “చేయూత” పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, చేనేత, గీత, బీడీ, కార్మికులకు, బోదకాలు, డయాలసిస్, ఒంటరి మహిళలకు, నెలకు 2,016 రూపాయలు వికలాంగులకు 4,016 రూపాయల చొప్పున పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాలో మహిళా ఉద్యోగినిల వసతి గృహం నూతన భవనము ప్రారంభించడం జరిగిందన్నారు.

**త్వరలో కొత్త రేషన్ కార్డులు**

వనపర్తి జిల్లాలో 1లక్ష 57వేల రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణి చేయడం జరుచున్నదని,త్వరలో నూతన రేషన్ కార్డులు జారి చేయడం జరుగుతుందన్నారు.వనపర్తి జిల్లాలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా అన్ని మౌలిక వసతులు సమకూర్చడం వలన జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలు పెరగడం జరిగిందని, తద్వారా ప్రజలలో ప్రభుత్వ ఆసుపత్రిలో పట్ల నమ్మకం ఏర్పడుతోందన్నారు .వనపర్తి జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మిషన్ మధుమేహ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అందులో 5 పిహెచ్ సి లలో 30 సంవత్సరాలు దాటిన 58,127 మందికి ఉచితంగా డయాబెటిస్ పరీక్ష నిర్వహించి డయాబెటిస్ నిర్ధారణ అయిన 3,300 మందికి ఉచితంగా డయాబెటిస్ మందులు ఇవ్వడం జరుగుచున్నదన్నారు.

**జిల్లా ఆసుపత్రికి 50బెడ్లతో క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు ...**

వనపర్తి జిల్లా జనరల్ ఆసుపత్రికి క్రిటికల్ కేర్ యూనిట్ -50 బెడ్లతో శాంక్షన్ అయినదని, ఎంసీచ్, జీజీఎచ్ నందు నూతనముగా లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో ఉన్న 330 పడకల ఆసుపత్రిని 530 పడకల ఆసుపత్రిగా మార్చడం జరుగుతుందన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ద్వారా వనపర్తి జిల్లాలో 333 పాఠశాలల అభివృద్ధి కోసం 13 కోట్ల 18 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని,గురుకుల వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని మరియు వసతులను కల్పించాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం 50 శాతం డైట్ చార్జెస్ మరియు 215 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు.జిల్లా ప్రజల యొక్క సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కులాల స్తితి గతులను తెలుసుకొనేందుకు సమగ్ర ఇంటింటి సర్వేను జిల్లాలో ఉన్న కుటుంబాలకు విజయవంతంగా పూర్తి చేయటం జరిగిందన్నారు.జిల్లాలో మెరుగైన శాంతిభద్రతల కల్పనలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని మండలాలలో (731) సిసి టివికెమెరాలు ఏర్పాటు చేసి,పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని,షి టీంల ద్వార మహిళల రక్షణకు భరోస కల్పిస్తున్నారు. సైబర్ క్రైమ్ ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అవ గాహన కల్పిస్తూ సైబర్ నేరాలను అరికట్టడం జరుగుతున్నదన్నారు.

**ఆకట్టుకున్న దేశభక్తి నృత్య సంస్కృతిక కార్యక్రమాలు**

గణ తంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటుచేసిన వివిధ పాఠశాలల విద్యార్థుల దేశభక్తి నృత్య సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.అదేవిధంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది.అదేవిధంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్సును కలెక్టర్ తిలకించారు. ప్రభుత్వ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు సిబ్బందికి కలెక్టర్, అదనపు కలెక్టర్లు, శాసనసభ్యులు ద్వారా ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్.సంచిత్ గంగ్వార్, రెవెన్యూ కలెక్టర్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నరు.

# పిల్లలపై దృష్టి సారించాలి



**అగ్నిధార న్యూస్ సుల్తానాబాద్ :** మీరు ఉపాదిపనుల్లో, వ్యవసాయ పనుల్లో ఉండి పిల్లల భవిష్యత్ కోసం ఎంత కష్టపడుతున్నా వారి చదువుపట్ల, వారి స్థితిగతులు అలవాట్ల పట్ల కాస్త దృష్టి సారించాలని మిషన్ పరివర్తన కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్ ఆదేశాల మేరకు గురువారం సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామ ఉపాధి కూలీలతో అవగాహన కార్యక్రమంలో మహిళలతో మాట్లాడారు. తమ పిల్లల భవిష్యత్ కోసం ఎప్పుడు వారు చేస్తున్న పనులను కనిపెట్టుకుంటూ ఉండాలని డ్రగ్స్కు అలవాటు పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఐస్క్రీం, చాక్లెట్స్, పౌడర్, లిక్విడ్ రూపంలో డ్రగ్ మహమ్మారి పట్టణాల నుండి పల్లెలకు చేరిందని పిల్లల రోజువారీ పనులపై దృష్టి సారించాలని తెలిపారు. వయోవృద్ధులు, వికలాంగులు, అనాధపిల్లలు, బాలకార్మికులు, పోలీస్, సఖి, షీం టీం, లేబర్ కార్డు, పోస్టల్ ఇన్సూరెన్సు ఇలా పలు రకాల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామస్థులతోపాటు, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, సుమారు 500 మంది ఉపాధి మహిళా కూలీలు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఎంఈఓ



**అగ్నిధార న్యూస్ సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలంలో 4 ఎస్ఎస్సిపరీక్ష కేంద్రాలను ఏర్పాటు ఏర్పాటు చేశామని సుల్తానాబాద్ మండల విద్యాధికారి ఏ. రాజయ్య తెలిపారు. గవర్నమెంట్ హై స్కూల్ ,సెంట్ మేరీ హై స్కూల్ సుల్తానాబాద్,గర్రెపల్లిలో %ూమీ% -గర్రెపల్లి,సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల గర్రెపల్లి లో సెంటర్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ సెంటర్లలో మండలంలోని పదవ తరగతి ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు మొత్తము 873, ఇందులో 489 బాలురు 384 బాలికలు పరీక్షలు రాస్తున్నారని మరియు ఈ పరీక్ష సెంటర్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఫర్నిచర్, తాగునీరు, టాయిలెట్స్ ఎలక్ట్రిసిటీ విషయాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్ఇండెన్స్ %ూ%.రత్నాకర్ రెడ్డి ,%%. రాధాస్వామి,పి శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ అంజయ్య గౌడ్ ఆర్ సుదర్శన్ గారు,విజయ రావు వెంకటేశ్వర్లుమొత్తము 4 పరీక్ష కేంద్రాలలో దాదాపు49 మంది ఇన్విజి లెటర్స్ విధులు నిర్వహిస్తున్నారని తెలియజేశారు.పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు వైద్య సౌకర్యం ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు.

# నిమిషానికి 90 వేలు

**హైదరాబాద్ :** కొంత కాలంగా వివాదాలకు కేంద్రంబిందువుగా ఉన్న బెట్టింగ్ యాప్స్ కేసులో పోలీసుల విచారణకు యాంకర్ విష్ణు ప్రియ హాజరయ్యారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ కోసం ఎంత వసూలు చేస్తున్నారో వివరించారు. ఈ క్రమంలో జరిగిన లావాదేవీల వివరాలను కూడా పోలీసుల ముందు ఉంచారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్‌కు ఎంత ఖర్చు చేస్తున్నారో తెలిస్తే షాక్ అవుతారు. ఇదే విషయంపై పంజాగుట్ట పోలీసులకు యాంకర్ విష్ణుప్రియ షాకింగ్ నిజాలు చెప్పారు. ఆ వివరాలు తెలుసుకున్న పోలీసులే ఖంగుతున్నారు. ఇంతలా ఖర్చు చేస్తున్నారంటే వాళ్లు ఏ స్థాయిలో దందాలు చేస్తున్నారో అర్థం చేసుకోవాలని ప్రజలకు హితవు పలుకుతున్నారు. ప్రజలను నిట్టనిలువునా దోచేస్తూ వారి ప్రాణాలు తీస్తున్న బెట్టింగ్ యాప్స్ భరతం పట్టేందుకు కంకణం కట్టుకున్న పోలీసులు కీలక విషయాలు రాబడుతున్నారు. ఇప్పటికే 11 మంది సెలబ్రెటీలకు నోటీసులు జారీ చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేసిన కేసులో నోటీసులు అందుకున్న వారంతా ఒక్కొక్కరుగా పోలీసు విచారణకు వస్తున్నారు. తాజాగా యాంకర్ విష్ణుప్రియ పోలీసు విచారణకు హాజరయ్యారు. పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు తన లాయర్‌తో కలసి వచ్చిన విష్ణుప్రియ పోలీసులు అడిగిన సమాచారం అందజేశారు. ఆమెను క్వశ్చన్ చేసిన ఖాకీలు స్టేట్?మెంట్? రిక్రాడు చేశారు. ఈ సందర్భంగా కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. తాను 15 బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినట్టు విష్ణుప్రియ పోలీసులకు వివరించారు. నిమిషం వ్యవధితో చేసే ఒక్కో వీడియోకు రూ.90 వేల వరకు వసూలు చేసినట్టు పేర్కొన్నారు. దాదాపు మూడు గంటలకుపైగా సాగిన విచారణలో బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌లో భాగంగా భారీగా డబ్బులు వచ్చినట్టు విష్ణుప్రియ అంగీకరించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన బ్యాంకు లావాదేవీల వివరాలు వారికి అందజేశారు. కేసు దర్యాప్తులో భాగంగా మరింత లోతుగా విచారించేందుకు పోలీసులు ఆమె ఫోన్ కూడా సీజ్ చేశారని తెలుస్తోంది.

శుక్రవారం 21 మార్చి 2025
అగ్నిధార



# అద్భుతమైన ప్రాంతం.. అలా చూసి నిరుత్సాహానికి గురయ్యా


దర్శకధీరుడు రాజమౌళి ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 మూవీతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఒడిశాలోని కోరాపుట్ పర్వత ప్రాంతాల్లో జరిగింది. అక్కడ మొదటి షెడ్యూల్ పూర్తి కావడంతో చిత్రబృందం ప్యాకప్ చెప్పేసింది. దీంతో మూవీ టీమ్ అంతా తమ లోకేషన్ నుంచి తిరుగుపయనమయ్యారు. ప్రియాంక చోప్రా తాను ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తుండగా తీసిన ఫోటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. తాజాగా ఎస్ఎస్ రాజమౌళి ఈ మూవీ షూటింగ్ లోకేషన్ సంబంధించిన ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఒడిశాలోని అత్యంత ఎత్తైన, అద్భుతమైన శిఖరం డియోమాలికి ట్రెక్కింగ్ చేసినట్లు వెల్లడించారు. పైనుంచి చూస్తే అత్యంత ఉల్లాసభరితంగా అనిపించిందని ట్విటర్‌లో పోస్ట్ చేశారు. అయితే ఆ పర్వతంపై పర్యాటకులు చెత్త చెదారం ?అలాగే ఉంచడం చూసి నిరుత్సాహానికి గురైనట్లు తెలిపారు. ఇటువంటి సహజమైన అద్భుతమైన ప్రాంతాలను ఎంతో బాగా చూసోకోవాలి.. ఒక ఒక్కరూ పౌరుడు బాధ్యతగా తీసుకుంటే చాలా పెద్ద మార్పు వస్తుంది... ప్రతి సందర్శకుడు ఇలాంటి ఆహ్లాదకరమైన స్థలాలను రక్షించడంలో సహాయపడటానికి  మీ వ్యర్థాలను  తిరిగి మీరే తీసుకువెళ్లాలని రాజమౌళి సూచించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



## అద్భుతమైన ప్రాంతం.. అలా చూసి నిరుత్సాహానికి గురయ్యా: రాజమౌళి

దర్శకధీరుడు రాజమౌళి ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 మూవీతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఒడిశాలోని కోరాపుట్ పర్వత ప్రాంతాల్లో జరిగింది. అక్కడ మొదటి షెడ్యూల్ పూర్తి కావడంతో చిత్రబృందం ప్యాకప్ చెప్పేసింది. దీంతో మూవీ టీమ్ అంతా తమ లోకేషన్ నుంచి తిరుగుపయనమయ్యారు. ప్రియాంక చోప్రా తాను ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తుండగా తీసిన ఫోటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. తాజాగా ఎస్ఎస్ రాజమౌళి ఈ మూవీ షూటింగ్ లోకేషన్ సంబంధించిన ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఒడిశాలోని అత్యంత ఎత్తైన, అద్భుతమైన శిఖరం డియోమాలికి ట్రెక్కింగ్ చేసినట్లు వెల్లడించారు. పైనుంచి చూస్తే అత్యంత ఉల్లాసభరితంగా అనిపించిందని ట్విటర్‌లో పోస్ట్ చేశారు. అయితే ఆ పర్వతంపై పర్యాటకులు చెత్త చెదారం ?అలాగే ఉంచడం చూసి నిరుత్సాహానికి గురైనట్లు తెలిపారు. ఇటువంటి సహజమైన అద్భుతమైన ప్రాంతాలను ఎంతో బాగా చూసోకోవాలి.. ఒక ఒక్కరూ పౌరుడు బాధ్యతగా తీసుకుంటే చాలా పెద్ద మార్పు వస్తుంది... ప్రతి సందర్శకుడు ఇలాంటి ఆహ్లాదకరమైన స్థలాలను రక్షించడంలో సహాయపడటానికి  మీ వ్యర్థాలను  తిరిగి మీరే తీసుకువెళ్లాలని రాజమౌళి సూచించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## చట్ట ప్రకారమే బెట్టింగ్ యాప్‌కి ప్రమోషన్.. వివరణ ఇచ్చిన విజయ్ దేవరకొండ టీమ్..!



బెట్టింగ్ యాప్స్ కేసు అంశంపై టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ టీమ్ వివరణ ఇచ్చింది. చట్టం ప్రకారం అనుమతి ఉన్న గేమ్స్‌కి మాత్రమే విజయ్ ప్రచారం చేశారని టీమ్ పేర్కొంది. స్కిల్ బేస్డ్ గేమ్స్‌కే విజయ్ ప్రకటనలు చేశారని పేర్కొంది.అనుమతి ఉన్న ప్రాంతాలకు మాత్రమే విజయ్ ప్రచారకర్తగా పని చేశారని తెలిపింది. అనుమతి ఉన్న ఏ23 సంస్థకు విజయ్ ప్రచారకర్తగా పని చేశారని, రమ్మీ స్కిల్ బేస్డ్ గేమ్ అని సుప్రీంకోర్టు పలుసార్లు చెప్పినట్లుగా పేర్కొంది. ఏ 23 సంస్థతో విజయ్ ఒప్పందం గతేడాది ముగిసిందని విజయ్ దేవరకొండ టీమ్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆ సంస్థతో విజయ్‌కి ఎలాంటి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చింది. విజయ్ దేవరకొండ విషయంలో పలు మాధ్యమాల్లో వస్తున్న వార్తలో ఎలాంటి నిజం లేదని.. నటుడు ఇల్లీగల్‌గా పని చేస్తున్న ఏ సంస్థకు ప్రచారకర్తగా పనిచేయలేదని వివరణ ఇచ్చింది. బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేస్తున్న పలువురు నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లపై పోలీసులు దృష్టి పెట్టారు. ఇప్పటికే 25 మందిపై కేసులు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారని.. వాటి కారణంగా యువత తీవ్రంగా నష్టపోతున్నారంటూ మియాపూర్‌కు చెందిన ప్రమోద్ శర్మ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. బెట్టింగ్ ప్రమోషన్స్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సైతం సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పోలీసులు బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో నీతూ అగర్వాల్, విష్ణుప్రియ, వర్షిణి, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్ ఖాన్, హర్షసాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత, రీతూచౌదరి, శ్యామల కేసులు నమోదు చేశారు. ఇందులో విచారణకు హాజరుకావాలంటూ పలువురికి నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలోనే గురువారం టాలీవుడ్‌కు చెందిన నటీనటులు రాణా దగ్గుబాటి, మంచు లక్ష్మి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, అనన్య నాగళ్లతో పాటు యాంకర్ శ్రీముఖికి సైతం నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలోనే విజయ్ దేవరకొండ టీమ్ వివరణ ఇచ్చింది.



## బ్లాక్ బస్టర్‌కి కేరాఫ్ అడ్రెస్‌గా మారిన నాని..

టాలీవుడ్ హీరో నాని ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చాడు.కష్టాన్ని నమ్ముకొని టాప్ హీరోగా ఎదిగాడు. అసిస్టెంట్ డైరెక్టర్‌తో అతని కెరీర్ మొదలు కాగా ఇప్పుడు టాప్ హీరోలలో ఒకరిగా, సక్సెస్ ఫుల్ నిర్మాతగా కూడా మంచి పేరు తెచ్చుకున్నాడు నాని. సహజ నటనతో నేచురల్ స్టార్ అనే బిరుదుని కూడా దక్కించుకున్నాడు. ఇక నిర్మాతగా మంచి కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తూ అలరిస్తున్నాడు. నాని సినిమాలు సూపర్ హిట్ కాకపోయిన ఫ్లాప్ అయితే కావు. కనీసం ఎబోవ్ యావరేజ్ అయిన నడుస్తుంది. గత కొన్నేళ్లుగా నాని సినీ రంగంలో చేసిన ప్రయోగాలు, తీసుకున్న నిర్ణయాలు పరిశీలిస్తే అతని టాలెంట్ ఏ పాటిదో అర్ధమవుతుంది. ఓ స్టార్ హీరోగా భారీ మార్కెట్ కలిగి ఉండే నాని, మాస్ యాక్షన్ సినిమాలకు పరిమితం కాకుండా, విభిన్నమైన కథలను ఎంచుకుంటూ ముందుకు వెళుతున్నాడు. 'దసరా' లాంటి గ్రామీణ యాక్షన్ డ్రామా తీసిన నాని , వెంటనే 'హాయ్ నాన్న' లాంటి హృదయాన్ని తాకే కుటుంబ కథా చిత్రం చేశాడు. నిర్మాతగా ఇండస్ట్రీకి కొత్త వారిని పరిచయం చేస్తూ మంచి సక్సెస్‌లు అందుకుంటున్నాడు. 'అ!'తో ప్రశాంత్ వర్మను, 'జర్సీ'తో గౌతమ్ తిన్ననూరిని, 'శ్యామ్ సింగరాయ్'తో రాహుల్ సాంకృత్యాయన్‌ను, 'దసరా'తో శ్రీకాంత్ ఒదేలాను, 'హాయ్ నాన్న'తో షౌర్యువ్ వంటి దర్శకులని ఇండస్ట్రీకి పరిచయం చేసిన ఘనత నానిదే. తాజాగా కోర్ట్ అనే సినిమాతో రామ్ జగదీష్ అనే డైరెక్టర్‌ని పరిచయం చేశాడు నాని.అతనిపై నాని పెట్టుకున్న అంచనాలు వమ్ము కాలేదు. సినిమా సూపర్ హిట్ అయింది. గతంలో ఎన్నో కోర్ట్ డ్రామాలు వచ్చాయి కాని నాని నిర్మించిన కోర్ట్ మాత్రం ఎమోషనల్‌గా ప్రేక్షకులని ఎంతగానో కదిలించింది. నాని ప్రత్యేకత ఏమిటంటే, కేవలం తన మార్కెట్‌ను మెయింటైన్ పెంచుకోవడం కాకుండా ఇండస్ట్రీకి కొత్త దర్శకులని పరిచయం చేస్తున్నాడు. 'నాని నమ్మితే ఓ సినిమా హిట్ అవ్వగలదు' , 'నాని వెంట ఉంటే చిన్న సినిమా కూడా బ్లాక్‌బస్టర్' అనే నమ్మకం సినీ ప్రేక్షకులకి వచ్చేసింది. ఇక నాని రానున్న రోజుల్లో ఇంకెంత మంది కొత్త దర్శకులని ఇండస్ట్రీకి పరిచయం చేస్తాడో, ఎలాంటి భిన్నమైన కథలని ప్రేక్షకుల ముందుకు తెస్తాడో చూడాలి.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com